# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్  సంపుటి : 2 బులిటెన్ : 201 (కాంప్లిమెంటరీ కాపీ)  2-5 - 2024  పేజీలు : 14

Digital Edition











# తెలంగాణలో 12 పక్కా

కష్టపడితే మరో మూడు స్థానాలు గెలిచే చాన్స్..
రాష్ట్రంలో భవిష్యత్తు బీజేపీదే
పార్టీ ముఖ్యనేతలతో అమిత్ షా ..
ప్రచారం మరింత ఉధృతం చేయాలని ఆదేశం
ఈ నెల 8, 10 తేదీల్లో రాష్ట్రంలో మోదీ ప్రచారం

హైదరాబాద్, మే 1 :

తెలంగాణలో బీజేపీ 12 సీట్లు ఖాయంగా గెలుచుకోబోతోందని ఆ పార్టీ సీనియర్ నేత, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అన్నారు. మరో మూడు స్థానాల్లో గట్టి పోటీ ఉందని, స్థానిక నాయకత్వం కష్టపడితే వాటిలో కూడా అద్భుతం జరుగుతుందని వ్యాఖ్యానించారు. తెలంగాణలో బీజేపీకి ఆదరణ అనూహ్య స్థాయిలో పెరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో భవిష్యత్తు బీజేపీదేనని ధీమా వ్యక్తం చేశారు. పోలింగ్ బూత్ స్థాయిలో ప్రతి కార్యకర్త, తన కుటుంబంతోపాటు మరో మూడు కుటుంబాలను ప్రభావితం చేసేలా కష్టపడి పనిచేయాలని సూచించారు. వివరాలు 2లో



# నన్నే బెదిరిస్తారా?

- కేసులకు భయపడేవాన్ని కాదు
- రాజ్యాంగాన్ని మార్చొద్దంటే తప్పా?
- గుజరాత్ ఆధిపత్యానికి తెలంగాణ పౌరుషమేంటో చూపుతాం
- ఖబద్దార్ మోడీ, షా : సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్
- కోరుట్లలో కాంగ్రెస్ జనజాతరకు పెద్దఎత్తున తరలొచ్చిన జనం
- నిజామాబాద్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలని పిలుపు

వివరాలు 2లో

- కోరుట్ల:

‘నేను కేసులకు భయపడేవాన్ని కాదు.. రాజ్యాంగాన్ని మార్చొద్దని మాట్లాడితే తప్పా? దమ్ముంటే అభివృద్ధి పేరు చెప్పి ఓట్లు అడగాలేగానీ.. రాముని ఫొటోతో కాదు.. నా ఊరికొచ్చి.. నా గడ్డ మీదనే నన్ను బెదిరిస్తావా? ఈ ఎన్నికల్లో మీకు పరాభవం తప్పదు. గుజరాత్ ఆధిపత్యానికి తెలంగాణ పౌరుషమేంటో చూపుతాం’ అంటూ ప్రధాని మోడీ, కేంద్ర హెూంమంత్రి అమిత్‌షాపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు.



# రేవంత్ అడ్డగోలు మాటలపై చర్యలేవి..?

-నా ప్రచారాన్ని 48 గంటలు నిషేధిస్తే బీఆర్ఎస్ కార్యకర్తలు 96 గంటలు పనిచేస్తరు
- ఇదంతా బీజేపీ, కాంగ్రెస్ కుట్ర
-మోడీవి కల్లబొల్లి కబుర్లు
- మానుకోట జిల్లా రద్దుకు రేవంత్ కుట్ర : మానుకోటలో రోడ్‌షోలో బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ సీఎం కేసీఆర్

-మహబూబాబాద్

”ఎన్నికల కమిషన్ నా మీద నిషేధం విధించింది. 48గంటల పాటు కేసీఆర్ ప్రచారం చేయొద్దని ఆదేశించింది. అయితే, రేవంత్ రెడ్డి.. కూడా నా పేగులు మెడలో వేసుకుంటా.. నీ గుడ్లు పీకుతా.. అని అడ్డగోలు మాటలు మాట్లాడారు. మరి ఆయనపై ఎందుకు నిషేధం పెట్టలేదు. నా మాటలను అధికారులు సరిగ్గా అర్థం చేసుకున్నట్టు లేదు. నా వ్యాఖ్యలకు ఆంగ్ల అనువాదం కరెక్టు కాదు. వివరాలు 2లో




గూడపూర్‌లో 46.6 డిగ్రీల ఉష్ణోగ్రత
ఈ ఏడాది ఇదే అత్యధికం
మే మొదటి వారంలోనే 47కు చేరువలో
సాధారణం కంటే ఎక్కువ నమోదయ్యే అవకాశం

హైదరాబాద్:

రోహిణికార్తెకు 24 రోజుల ముందు నుంచే రోకళ్లు పగిలేలా ఎండలు కొడుతున్నాయి. ఉదయం ఎనిమిది గంటల నుంచే భానుడు తన ప్రతాపాన్ని మొదలుపెట్టి మధ్యాహ్నానికి తన చండిపచండాన్ని చూపుతున్నాడు. వివరాలు 2లో



# 500 కోట్ల భూమి రాసిచ్చేశారు!

గత సర్కారు హయాంలో భూదందా..
స్వాధీనం చేసుకున్న ప్రస్తుత ప్రభుత్వం
రంగారెడ్డి జిల్లా పొక్కల్ వాడలో ఐదెకరాల సర్కారీ భూమి.. రూ.36 లక్షలతో ప్రహరీగోడ సైతం నిర్మించిన అధికారులు
అసెంబ్లీ ఎన్నికలప్పుడు ఓ బడా రియల్ ఎస్టేట్ సంస్థ కన్ను.. ఆ సంస్థకు నాటి ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారుల సాయం
పాస్ బుక్స్ కోసం ధరణిలో దరఖాస్తు.. వెంటనే ఆమోదం.. కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన స్థానికులు
స్థానిక తహసీల్దార్ నివేదిక మేరకు పాస్‌బుక్‌లు రద్దు చేసి, ఆ భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్న కలెక్టర్ శశాంక
ఇద్దరిపై రాయదుర్గం పీఎస్‌లో క్రిమినల్ కేసు నమోదు

రంగారెడ్డి జిల్లా (ప్రతినిధి)

అందరూ అసెంబ్లీ ఎన్నికల హడావుడిలో ఉన్నప్పుడు.. రూ.500 కోట్ల విలువ చేసే సర్కారీ భూమి చేతులు మారింది! అన్ని పత్రాలూ ఉన్నా పాస్‌పుస్తకాల కోసం ధరణిలో దరఖాస్తు చేసుకుంటే ఇవ్వడానికి నానా తంటాలూ పెట్టే అధికారులు.. ఎలాంటి పత్రాలూ సమర్పించకున్నా.. ప్రభుత్వ పోరంబోకు భూమిని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతూ పాస్‌బుక్స్ జారీ చేసేశారు!! వివరాలు 2లో

## తెలంగాణలో 12 పక్కా

కష్టపడితే మరో మూడు స్థానాలు గెలిచే చాన్స్..
రాష్ట్రంలో భవిష్యత్తు బీజేపీదే
పార్టీ ముఖ్యనేతలతో అమిత్ షా ..
ప్రచారం మరింత ఉధృతం చేయాలని ఆదేశం
ఈ నెల 8, 10 తేదీల్లో రాష్ట్రంలో మోదీ ప్రచారం

హైదరాబాద్, మే 1 :

తెలంగాణలో బీజేపీ 12 సీట్లు ఖాయంగా గెలుచుకోబోతోందని ఆ పార్టీ సీనియర్ నేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. మరో మూడు స్థానాల్లో గట్టి పోటీ ఉందని, స్థానిక నాయకత్వం కష్టపడితే వాటిలో కూడా అద్భుతం జరుగుతుందని వ్యాఖ్యానించారు. తెలంగాణలో బీజేపీకి ఆదరణ అనూహ్య స్థాయిలో పెరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో భవిష్యత్తు బీజేపీదేనని ధీమా వ్యక్తం చేశారు. పోలింగ్ బూత్ స్థాయిలో ప్రతి కార్యకర్త, తన కుటుంబంతోపాటు మరో మూడు కుటుంబాలను ప్రభావితం చేసేలా కష్టపడి పనిచేయాలని సూచించారు. బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ సీనియర్ నేతలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, కన్వీనర్లు, జిల్లా అధ్యక్షులతో అమిత్ షా సమావేశమయ్యారు. పార్లమెంటు నియోజకవర్గాల వారీగా ప్రచార సరళిని సమీక్షించారు. ఎన్నికలకు మరో పదిరోజుల గడువు మాత్రమే ఉన్న నేపథ్యంలో ప్రచారం మరింత ఉధృతంగా కొనసాగించాలని ఆదేశించారు. డబుల్ డిజిట్ స్థానాలు కైవసం చేసుకోవడంలో భాగంగా అనుసరించాల్సిన వ్యూహంపై దిశానిర్దేశం చేశారు.

ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, కె.లక్ష్మణ్, ఈటల రాజేందర్, మురళీధర్‌రావు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి సునీల్ బన్సల్.. పార్లమెంటు సెగ్మెంట్ల వారీగా ప్రచార సరళిని సమీక్షించారు. కాగా, ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్రమోదీ, ఈ నెల 8, 10వ తేదీల్లో రాష్ట్రంలో పర్యటించనున్నారు. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి బండి సంజయ్‌కి మద్దతుగా ఈ నెల 8న వేములవాడలో నిర్వహించే బహిరంగ సభలో మోదీ పాల్గొంటారు. అనంతరం వరంగల్‌లో నిర్వహించే ప్రచార కార్యక్రమంలో పాల్గొంటారు. 10న మహబూబ్‌నగర్‌లో, హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించే బహిరంగ సభల్లో పాల్గొంటారని పార్టీ వర్గాలు తెలిపాయి.

## రేవంత్ అడ్డగోలు మాటలపై చర్యలేవి..?

నా ప్రచారాన్ని 48 గంటలు నిషేధిస్తే బీఆర్ఎస్ కార్యకర్తలు 96 గంటలు పనిచేస్తరు
- ఇదంతా బీజేపీ, కాంగ్రెస్ కుట్ర
-మోడీవి కల్లబొల్లి కబుర్లు
- మానుకోట జిల్లా రద్దుకు రేవంత్ కుట్ర : మానుకోటలో రోడ్‌షోలో బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ సీఎం కేసీఆర్

-మహబూబాబాద్

"ఎన్నికల కమిషన్ నా మీద నిషేధం విధించింది. 48గంటల పాటు కేసీఆర్ ప్రచారం చేయొద్దని ఆదేశించింది. అయితే, రేవంత్ రెడ్డి.. కూడా నా పేగులు మెడలో వేసుకుంటా.. నీ గుడ్లు పీకుతా.. అని అడ్డగోలు మాటలు మాట్లాడారు. మరి ఆయనపై ఎందుకు నిషేధం పెట్టలేదు. నా మాటలను అధికారులు సరిగ్గా అర్థం చేసుకున్నట్టు లేదు. నా వ్యాఖ్యలకు ఆంగ్ల అనువాదం కరెక్టు కాదు. 48 గంటలు నా ప్రచారాన్ని నిషేధిస్తే దాదాపు 96 గంటలు లక్షలాది బీఆర్ఎస్ కార్యకర్తలు అవిశ్రాంతంగా పనిచేస్తారు." అని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. ఇదంతా కాంగ్రెస్, బీజేపీ పన్నిన కుట్ర అని తెలిపారు. బుధవారం మహబూబాబాద్‌లో ఎంపీ అభ్యర్థి మాలోతు కవితకు మద్దతుగా నిర్వహించిన రోడ్డు షోలో కేసీఆర్ మాట్లాడారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ నీళ్లు, నిధులు దోచుకోవడానికి కుట్ర చేస్తున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానుకోట జిల్లా రద్దు చేస్తానంటున్నారని, కాబట్టి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌ను చిత్తుచిత్తుగా ఓడించాలని కోరారు. నరేంద్ర మోడీ గత ఎన్నికల్లో నల్లధనాన్ని బయటకుతీసి పేద ప్రజల ఒక్కొక్క ఎకౌంట్‌లో రూ.15 లక్షలు వేస్తానని చెప్పి ఒక్క పైసా వేయలేదన్నారు. కృష్ణా జలాలను కేంద్రం పరిధిలోకి తీసుకున్నారని, రాబోయే రోజుల్లో గోదావరి నీళ్లనూ తీసుకుపోవడానికి మోడీ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. మారుమూల గిరిజన ప్రాంతమైన మానుకోట అభివృద్ధి చెందాలని తాను మానుకోట జిల్లాను ఏర్పాటు చేయగా సీఎం రేవంత్ రెడ్డి జిల్లా రద్దు చేస్తానని అంటున్నారని, కవితని గెలిపిస్తేనే మీ జిల్లా మీకు ఉంటుందని లేకుంటే పోతుందని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్కరోజూ సాగునీరు రాలేదని, కరెంటు సక్రమంగా లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతనే వెన్నవరం కాలువలో నీళ్లు వచ్చాయని, ఎస్సారెస్పీ కాలువలు నిర్మాణం పూర్తి చేసి నీళ్లు ఇచ్చామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిందని, ఈ మూడు నెలల్లో ఏ ఒక్క హామీని సక్రమంగా నెరవేర్చింది లేదని అన్నారు. కేసీఆర్ కాలంనాటి 24 గంటలు విద్యుత్ ఏమైందని, మిషన్ భగీరథ పథకం ఏమైందని ప్రశ్నించారు. మళ్లీ రైతులు బోరుబావిలో పైసలు పోసుకుని అప్పుల పాలవుతూ ఆత్మహత్య చేసుకుంటున్నారని అన్నారు. తెలంగాణ నీళ్లు, నిధులు రక్షించబడాలంటే బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి మాలోతు కవితను గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఈ బస్సు యాత్రలో అభ్యర్థి మాలోతు కవిత, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీలు తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు సత్యవతి రాథోడ్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 500 కోట్ల భూమి రాసిచ్చేశారు!

గత సర్కారు హయాంలో భూదందా.. స్వాధీనం చేసుకున్న ప్రస్తుత ప్రభుత్వం
రంగారెడ్డి జిల్లా పొక్కల్ వాడలో ఐదెకరాల సర్కారీ భూమి.. రూ.36 లక్షలతో ప్రహరీగోడ సైతం నిర్మించిన అధికారులు
అసెంబ్లీ ఎన్నికలప్పుడు ఓ బడా రియల్ ఎస్టేట్ సంస్థ కన్ను.. ఆ సంస్థకు నాటి ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారుల సాయం
పాస్ బుక్స్ కోసం ధరణిలో దరఖాస్తు.. వెంటనే ఆమోదం.. కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన స్థానికులు
స్థానిక తహసీల్దార్ నివేదిక మేరకు పాస్‌బుక్‌లు రద్దు చేసి, ఆ భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్న కలెక్టర్ శశాంక
ఇద్దరిపై రాయదుర్గం పీఎస్‌లో క్రిమినల్ కేసు నమోదు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి)

అందరూ అసెంబ్లీ ఎన్నికల హడావుడిలో ఉన్నప్పుడు.. రూ.500 కోట్ల విలువ చేసే సర్కారీ భూమి చేతులు మారింది! అన్ని పత్రాలూ ఉన్నా పాస్‌పుస్తకాల కోసం ధరణిలో దరఖాస్తు చేసుకుంటే ఇవ్వడానికి నానా తంటాలూ పెట్టే అధికారులు.. ఎలాంటి పత్రాలూ సమర్పించకున్నా.. ప్రభుత్వ పోరంబోకు భూమిని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతూ పాస్‌బుక్స్ జారీ చేసేశారు!! గత ప్రభుత్వ పెద్దలు, అధికారుల సాయంతో ఓ బడా రియల్ ఎస్టేట్ సంస్థ.. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పొక్కల్‌వాడలో సాగించిన భూదందా ఇది. రాజధాని నగరంలో అత్యంత ఖరీదైన ప్రాంతాల్లో ఒకటైన మణికొండను ఆనుకుని ఉన్న ఈ భూమి చుట్టూ.. సర్కారు నిర్మించిన ప్రహరీగోడ అలా ఉండగానే అక్రమార్కులు దాన్ని చెరబట్టడం గమనార్హం. కానీ.. స్థానికులు ఈ వ్యవహారం గురించి కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంతో చెర వీడింది. అక్రమార్కులపై కేసు నమోదైంది. వారి పేరిట జారీ అయిన పాస్‌బుక్స్‌ను జిల్లా కలెక్టర్ శశాంక రద్దు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. గండిపేట మండలం పొక్కల్‌వాడ గ్రామంలోని సర్వేనంబరు 4లో 62-06 ఎకరాల ప్రభుత్వ భూమి ( 1954-55 నుంచి ఖాస్రా పహాణీ ప్రకారం) ఉంది. ఇందులో 51-06 ఎకరాల భూమిని ప్రభుత్వం 1986లో హుడాకు కేటాయించింది. మరో ఆరెకరాల భూమిని హౌసింగ్ బోర్డుకు ఇచ్చింది. హౌసింగ్‌బోర్డు తాను తీసుకున్న భూమిలో ఒక ఎకరంలో బలహీనవర్గాలకు ఇళ్లు నిర్మించింది. మిగతా అయిదెకరాల భూమి ఖాళీగానే ఉంది. అది సర్కారీ పోరంబోకు భూమిగా రికార్డుల్లో నమోదవుతూ వస్తోంది. కొన్నాళ్లకు ఈ భూమిపై కొందరు కన్ను వేయడంతో.. ఆక్రమణకు గురికాకుండా దానిచుట్టూ ప్రహరీ గోడ నిర్మించడానికి 2012లో అధికారులు నాటి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఎట్టకేలకు సర్కారు అనుమతి రావడంతో 2015లో రూ.36 లక్షలు ఖర్చుపెట్టి రక్షణ గోడ నిర్మించారు. అదే సమయంలో.. పూస లక్ష్మయ్య అనే వ్యక్తి ఆ భూమికి హక్కుదారుగా చెప్పుకొంటూ.. ఓఆర్సీ ( ఆక్యుపెన్సీ రైట్స్ సర్టిఫికెట్) కోసం రాజేంద్రనగర్ ఆర్డీవో వద్ద పిటిషన్ వేశారు. దానిపై విచారణ జరిపిన ఆర్డీవో.. అది పూర్తిగా ప్రభుత్వ భూమి అని తేల్చిచెప్పి ఆ పిటిషన్‌ను తిరస్కరించారు. దీంతో ఆయన జిల్లా కోర్టులో వేరువేరుగా రెండు పిటిషన్లు వేశారు. ఆ భూమికి హక్కుదారులమని తమకు ఓఆర్సీలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కానీ రెండు కేసుల్లోనూ ప్రభుత్వానికే అనుకూలంగా ఉత్తర్వులు రావడంతో.. 2016లో ఆయన మళ్లీ హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ కూడా ప్రభుత్వానికే అనుకూలంగా తీర్పు వచ్చింది.

ఎన్నికల సమయంలో..

ఖరీదైన ప్రాంతంలో ఖాళీగా ఉన్న ఈ భూమిపై కన్నేసిన ఓ బడా రియల్ ఎస్టేట్ సంస్థ.. అందరూ 2023 అసెంబ్లీ ఎన్నికల హడావుడిలో ఉన్న సమయంలో రంగంలోకి దిగింది. ఈ భూమిపై గతంలో కేసులు వేసి ఓడిపోయిన పూస లక్ష్మయ్య కుమారులు పూస రవీందర్, పూస ప్రహ్లాద్‌తో కలిసి నాటకానికి తెరలేపింది. అప్పటి ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారుల సహకారంతో ఈ అయిదెకరాల పాస్‌బుక్ కోసం పావులు కదిపింది. ఆ ప్లాన్‌లో భాగంగా పూస రవీందర్, పూస ప్రహ్లాద్ గత నవంబర్‌లో పాస్‌బుక్‌ల కోసం ధరణిలో దరఖాస్తు చేశారు. ఎలాంటి పత్రాలూ, రెవెన్యూ అధికారుల సిఫారసులు లేకున్నా.. వారి దరఖాస్తులను ఆమోదించిన అధికారులు.. ఇద్దరి పేర్లపై చకచకా పాస్‌బుక్‌లు జారీచేసేశారు. పూస రవీందర్ పేరు మీద సర్వే నంబరు 4/2లోని 2-20 ఎకరాలకు (టీ05070110003) ఒక పాస్‌బుక్.. పూస ప్లహాద్ పేరు మీద సర్వేనంబరు 4/12లోని మరో 2-20 ఎకరాల భూమికి (టీ05070110004) ఒక పాస్‌బుక్ జారీ చేశారు. వెంటనే వారు భూమిని ఆధీనంలోకి తీసుకుని అందులో షెడ్లు వేసి కొందరిని కాపాలాపెట్టారు.

### స్పందించిన రెవెన్యూ...

ఈ దందాను గమనించిన స్థానికులు.. ప్రభుత్వం మారిన వెంటనే కలెక్టర్ శశాంకకు సమాచారం అందించారు. దీంతో ఆయన ఈ వ్యవహారంపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని గండిపేట తహశీల్దార్ శ్రీనివాసరెడ్డికి ఆదేశాలు జారీ చేశారు. విచారణలో భాగంగా ఆయన.. "ఈ భూమి మీదే అనడానికి ఏవైనా ఆధారాలున్నాయా?' అని ప్రశ్నిస్తూ పూస రవీందర్, ప్రహ్లాద్‌కు నోటీసులు ఇచ్చారు.

వాళ్లు ఒక్క ఆధారం కూడా చూపించకపోవడంతో.. పాస్‌బుక్‌ల జారీలో అవకతవకలు జరిగాయని, ఈ వ్యవహారమంతా మోసపూరితంగా జరిగిందని నివేదిక ఇచ్చారు. గతంలో కోర్టుల్లో కూడా ప్రభుత్వానికి అనుకూలంగానే తీర్పులు వచ్చాయని తెలిపారు. దీంతో కలెక్టర్ ఈ భూమిని ఈ ఏడాది జనవరి 21న తిరిగి 22ఏ కింద నిషేధిత జాబితాలో పెట్టారు. జీవో 1122 కింద.. ఆ భూములను వెనక్కి తీసుకోవాలని ఆదేశించారు. తెలంగాణ రైట్స్ అండ్ పట్టాదార్ పాస్‌బుక్‌యాక్ట్ 2020లోని సెక్షన్ 8 కింద పాస్‌బుక్‌లు రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో గండిపేట తహసీల్దార్ బుధవారం తన సిబ్బందితో వెళ్లి.. అక్కడ పాగా వేసిన ప్రైవేటు వ్యక్తులను బయటకు పంపించి, షెడ్డు కూల్చివేసి భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్నారు. అది ప్రభుత్వ భూమి అని.. ఆక్రమించినవారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొంటూ ప్రహరీగోడపై హెచ్చరిక రాయించారు. అలాగే.. టైటిల్ లేకుండా ప్రభుత్వ భూమికి అక్రమంగా పాస్‌బుక్‌లు పొందినందుకు ఏప్రిల్ 6న రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో క్రిమినల్ కేసు పెట్టారు

## వామ్మో..




### గూడపూర్‌లో 46.6 డిగ్రీల ఉష్ణోగ్రత

ఈ ఏడాది ఇదే అత్యధికం
మే మొదటి వారంలోనే 47కు చేరువలో
సాధారణం కంటే ఎక్కువ నమోదయ్యే అవకాశం

**హైదరాబాద్:**
రోహిణికార్తెకు 24 రోజుల ముందు నుంచే రోకళ్లు పగిలేలా ఎండలు కొడుతున్నాయి. ఉదయం ఎనిమిది గంటల నుంచే భానుడు తన ప్రతాపాన్ని మొదలుపెట్టి మధ్యాహ్నానానికి తన చండిపచండాన్ని చూపుతున్నాడు. గతంలో ఎన్నడూ లేని విధంగా మే నెల తొలిరోజే రికార్డు స్థాయిలో నల్లగొండ జిల్లా గూడపూర్‌లో అత్యధికంగా 46.6 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. గతేడాది మే 27న 46.1 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది. రాష్ట్రంలో మే నెలలో చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదయ్యే అవకాశముందని ఐఎమ్‌డీ హెచ్చరించింది. కనిష్ట ఉష్ణోగ్రతలు కూడా సాధారణం కంటే ఎక్కువ నమోదయ్యే సూచనలున్నాయి. వారం పాటు వడగాల్పులు తీవ్ర స్థాయిలో వీచే అవకాశముందని హెచ్చరించింది. 15 జిల్లాల్లో 45 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నల్లగొండ, సూర్యాపేట, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ఖమ్మం, మహబూబ్‌నగర్, ములుగు, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీచేసింది. ఆ జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశముందని హెచ్చరించింది.

గూడపూర్ (నల్లగొండ) 46.6 డిగ్రీలు
చండూర్(నల్లగొండ) 46.5 డిగ్రీలు
ములుగు 46.5 డిగ్రీలు
భద్రాచలం(భద్రాద్రి కొత్తగూడెం) 46.5 డిగ్రీలు
మునగాల(సూర్యాపేట) 46.5 డిగ్రీలు
వైరా(ఖమ్మం) 46.5 డిగ్రీలు
ముత్తారం(పెద్దపల్లి) 46.4 డిగ్రీలు
తిమ్మాపూర్(నల్లగొండ) 46.4 డిగ్రీలు
ఖానాపూర్‌పీఎస్(ఖమ్మం) 46.4 డిగ్రీలు
వెల్గటూరు(జగిత్యాల) 46.4 డిగ్రీలు


# నన్నే బెదిరిస్తారా?

కేసులకు భయపడేవాన్ని కాదు
- రాజ్యాంగాన్ని మార్చొద్దంటే తప్పా?
- గుజరాత్ ఆధిపత్యానికి తెలంగాణ పౌరుషమేంటో చూపుతాం
- ఖబడ్దార్ మోడీ, షా : సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్
- కోరుట్లలో కాంగ్రెస్ జనజాతరకు పెద్దఎత్తున తరలొచ్చిన జనం
- నిజామాబాద్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలని పిలుపు

- కోరుట్ల

'నేను కేసులకు భయపడేవాన్ని కాదు.. రాజ్యాంగాన్ని మార్చొద్దని మాట్లాడితే తప్పా? దమ్ముంటే అభివృద్ధి పేరు చెప్పి ఓట్లు అడగాలేగానీ.. రాముని ఫొటోతో కాదు.. నా ఊరికొచ్చి.. నా గడ్డ మీదనే నన్ను బెదిరిస్తావా? ఈ ఎన్నికల్లో మీకు పరాభవం తప్పదు. గుజరాత్ ఆధిపత్యానికి తెలంగాణ పౌరుషమేంటో చూపుతాం' అంటూ ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని జగిత్యాల జిల్లా కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో బుధవారం నిర్వహించిన కాంగ్రెస్ జన జాతర సభలో రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. విపక్షాలపై ఈడీ, సీబీఐ సంస్థలతో అక్రమ కేసులు బనాయిస్తూ భయపెట్టి ఎంత కాలం బతుకుతారని, కానీ ఇక్కడ భయపడేందుకు ఎవరూ సిద్ధంగా లేరని అన్నారు. బెదిరించి పెత్తనం చెలాయించాలంటే నిజాం నవాబుకు పట్టిన గతే మోడీ, షాలకు పడుతుందని అన్నారు. తనపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేసిన కేసీఆర్‌నే ఓడించామని, ఆ పార్టీని బొందపెడుతున్నామని చెప్పారు. ఢిల్లీలో బీజేపీకి ఈడీ, సీబీఐలాంటి సంస్థలు ఉండవచ్చుగానీ, తనకు నాలుగున్నర కోట్ల మంది తెలంగాణ ప్రజలు అండగా ఉన్నారని తెలిపారు. బీసీ గణనను ఎందుకు అడ్డుకుంటున్నారో అమిత్‌షా చెప్పాలని, బీసీల రిజర్వేషన్లు ఎందుకు పెంచడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు.

400 సీట్లు గెలిచి రాజ్యాంగాన్ని, ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీ చూస్తోందని ఆరోపించారు. ఈ పదేండ్లలో మోడీ హయాంలో దళిత, గిరిజన, బలహీనవర్గాలకు ఎలాంటి న్యాయమూ జరగలేదని, దేశ సంపదంతా అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బీసీ జనగణన చేసి వెనుకబడిన సామాజిక తరగతులకు న్యాయం చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ కల్పించిన రిజర్వేషన్లతోనే చాలా మంది దళిత, గిరిజనులు సామాజిక, ఆర్థిక, రాజకీయంగా కొంత నిలదొక్కుకున్నారని చెప్పారు. అలాంటిది.. రిజర్వేషన్లు ఎత్తివేసే బీజేపీ రహస్య ఎజెండాపై తాను మాట్లాడినందుకే కేసు పెట్టారని అన్నారు. తాను మాట్లాడింది తప్పయితే ఈ రాష్ట్రంలోని బీజేపీ నాయకులు ఎందుకు ఫిర్యాదు చేయలేదో చెప్పాలన్నారు. నిజామాబాద్ నుంచి ఎంపీగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని, భవిష్యత్‌లో ఆయన కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి అవుతారని అన్నారు. సభలో మంత్రులు పొన్నం ప్రభాకర్,



శ్రీధర్ బాబు, బోధన్ ఎమ్మెల్యే నిజామాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి సుదర్శన్, ధర్మపురి, వేములవాడ ఎమ్మెల్యేలు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఆ ట్విట్టర్ ఖాతా నాది కాదు

%-% అమిత్ షా ఫేక్ వీడియోపై ఢిల్లీ పోలీసులకు సీఎం రేవంత్ రిప్లై

%-% తాను తెలంగాణ సీఎంఓ, తన వ్యక్తిగత ఖాతాలు మాత్రమే వాడుతున్నట్లు వెల్లడి

%-% సీఎం రిప్లైను ఢిల్లీ పోలీసులకు అందజేసిన న్యాయవాది సౌమ్య గుప్తా

తెలంగాణ కాంగ్రెస్ అధికారిక 'ఎక్స్' (ట్విట్టర్)ఖాతా (ఐఎన్ సీ తెలంగాణ)ను తాను నిర్వహించడం లేదని సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పోలీసులకు స్పష్టత ఇచ్చారు. తెలంగాణ సీఎంఓ, తన వ్యక్తిగత ఖాతాలు మాత్రమే వినియోగిస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు సీఎం తరపు అడ్వొకేట్ సౌమ్య గుప్తా బుధవారం ఢిల్లీ స్పెషల్ టీం పోలీసులకు వివరణ ఇచ్చారు. అనంతరం స్పెషల్ సెల్ ఎదురుగా ఆమె మీడియాతో మాట్లాడారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఫేక్ వీడియోను తెలంగాణ కాంగ్రెస్ ట్విట్టర్ హ్యాండిల్ ద్వారా సర్క్యులేట్ చేశారని సీఆర్పీసీ 91 కింద నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. ఫేక్ వీడియోను షేర్ చేసిన డివైజ్ (ఫోన్, ల్యాప్‌ట్యాప్, ట్యాబ్) ఇవ్వాలని కోరినట్లు అందులో పేర్కొన్నార న్నారు. ఈ అంశంపై సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి తరపున రిప్లై ఫైల్ చేసినట్లు సౌమ్య గుప్తా వివరించారు. 'ఐఎస్ సీ తెలంగాణ ట్విట్టర్ ఖాతాకు నేను ఓనర్ కాదు. ఆ ఖాతా నేను నిర్వహించడం లేదు. నేను కేవలం సీఎంఓ తెలంగాణ, నా వ్యక్తిగత ఖాతా%ొ% ఈ రెండింటిని మాత్రమే వాడుతున్నా. అందువల్ల కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఫేక్ వీడియో షేర్ చేయడం పై నాకు సంబంధం లేదు' అని రేవంత్ రెడ్డి పంపిన రిప్లై కాపీని పోలీసులకు అందించినట్లు సౌమ్య గుప్తా తెలిపారు. ఈ రిప్లై పై పోలీసులు ఏ విధంగా స్పందిస్తారనేది వారినే అడగాలని స్పష్టం చేశారు.

కాగా, రిజర్వేషన్ల పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఫేక్ వీడియో వ్యవహారంలో సీఆర్పీసీ 91/160 ప్రకారం గత నెల 29 న సీఎం రేవంత్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ రాష్ట్ర నేతలకు ఢిల్లీ పోలీసులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ కేసు విషయంలో మే 1(బుధవారం), ఉదయం 10:30 లకు ఢిల్లీలోని ద్వారక సెక్టార్ 16 సీ లోని స్పెషల్ సెల్ ముందు విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొంది. అలాగే అమిత్ షా వీడియో ను షేర్ చేసిన ట్విట్టర్ హ్యాండిల్, ఆ ఖాతాను ఆపరేట్ చేసిన ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్, ఇతర సమాచారంతో రావాలని మెన్షన్ చేసింది. అయితే%ొ% ఈ నోటీసులకు సీఎం తన న్యాయవాది సౌమ్య గుప్తా ద్వారా సమాధానం పంపారు.

## చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరు



కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు పోకల నరసింహ
ప్రజా గొంతుక / మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ

తెలంగాణలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మర్రిగూడ మండలం సరంపేట గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ఎన్నికల ప్రచారం గ్రామ శాఖ అధ్యక్షుడు పోకల నరసింహ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామశాఖ అధ్యక్షుడు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కిరణ్ కుమార్ రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరని అన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీల గురించి ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెనమల్ల నరసింహ, వర్కల వెంకటేష్, ఎడ్ల మల్లేష్,పోగుల వెంకట్ రెడ్డి, చిర్రపు వెంకట్ రెడ్డి, మెండ లింగయ్య, వీసం సుందర్, మెండ నరసింహ మరియు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మద్దతు



ప్రజా గొంతుక న్యూస్/మంథని/మే 1

పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని మంథని డివిజన్ ప్రధాన కార్యదర్శి జాడి జంపయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు శాసనసభ్యులను ఉద్యమకారులమందరం భారీ మెజార్టీతో గెలిపించాము అదేవిధంగా రానున్న పార్లమెంటరీ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపిస్తామని తీర్మానించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి ఆరుగారంటీల్లో ఉద్యమకారులకు రెండు పాయింట్ 50 గజాల భూమి సోనియా గాంధీ ఇస్తానని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మేనిఫెస్టో చైర్మన్గా ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఉన్నందున తెలంగాణ ఉద్యమకారులకు మేలు జరుగుతుందనే ఆశాభావంతో ఉన్నామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఉద్యమకారుల ఫోరం మంథని డివిజన్ అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జాడి జంపయ్య ఆ ప్రకటనలో కోరారు.

## ఘనంగా మే డే ఉత్సవాలు




ప్రజాగొంతుకన్యూస్/లింగాలఘణపురం:

బుధవారం ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రావుల సదానంద్ మండలంలోని పార్టీ జెండా ఆవిష్కరించారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో ఏఐటియుసి హమాలీ భవనిర్మాణ కార్మిక జెండాలు ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి పోరాడి సాధించిన ఈ రోజే మేడే అంటూ చెమట చుక్కల్ని చల్లి సంపదను పెంచే కార్మికులకు వందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బర్ల అంజయ్య,మాచర్ల కుమార్, మొటికే యాదగిరి ,చిటూర్ ఎల్లయ్య, టీ పరుశురాం, డి రామచంద్రయ్య, బి నర్సయ్య ,కాసర్ల శ్రీను ,ఎం శ్రీను, సిహెచ్ రవి ,బి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండలో ఏఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు



వలిగొండ మే 1 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండల కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఏఐటియుసి ఆటో కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు సూదగాని మత్స్యగిరి మండల సిపిఐ కార్యదర్శి పోలేపాక యాదయ్య మాట్లాడుతూ. భారతదేశంలోని పెట్టుబడిదారులకు పాలనను అంతం చేసి ఎర్రకోటపై ఎర్ర జెండాను ఎగురవేయడమే కార్మికుల యొక్క ప్రధాన కర్తవ్యం అని వారన్నారు. ఈ కార్యక్రమంలో సల్వాద్రి రవీందర్ మచ్చ లక్ష్మీనారాయణ బొడిగె సుదర్శన్ సుద్దాల సాయి తదితరులు పాల్గొన్నారు.

### రామకృష్ణాపూర్ లో ఐ ఎన్ టి యు సి కార్యాలయంలో

# మే డే జెండా ఎగురవేసిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్.వెంకటస్వామి





ప్రజా గొంతుక న్యూస్ :

రామకృష్ణాపూర్ పట్టణంలో బుధవారం ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పట్టణంలోని ఐఎన్టీయూసీ కార్యాలయములో జెండా ఎగరవేసినారు అనంతరం రిటైర్డ్. కార్మికులని సన్మానించినారు ప్రపంచ కార్మికుల దినోత్సవ శుభాకాంక్షలు ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పల్లె రాజు డిపిసిసి కార్యదర్శి రఘునాథ రెడ్డి గోపతి రాజయ్య ఉడ్నాల శ్రీనివాస్ సీనియర్ నాయకులు అబ్దుల్ అజీద్ మున్సిపల్ చైర్మన్ జంగం కల వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్ రెడ్డి పరిగిరి రాజు డీకొండ.శ్యామ్ గౌడ్ ఆకుల రాజన్న.నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రచారంలో దూసుకుపోతున్న భారతీయ జనతా పార్టీ.



వలిగొండ మే 1 ప్రజా గొంతుక ప్రతినిధి :

భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా బుధవారం.వలిగొండ మండలం అరూరు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ,ఉపాధికూలీలను కలసి బూర నర్సయ్య కు ఓటు వేయాలని ,కూలీలతో మోడీ సంక్షేమ పథకాల గురించి చర్చించి ఓటు అభ్యార్థించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీఎన్ రెడ్డి , పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి , మండలాధ్యక్షుడు సుదర్శన్ మరియు దంతూరి సత్తయ్య రాచ కొండ కృష్ణ , మందుల లక్ష్మీ , మండల ప్రధాన కార్యదర్శులు లోడే లింగస్వామి గౌడ్, గంగాధర్ దయాకర్, రంజిత్ రెడ్డి, వెలిమినేటి వెంకటేశం, ,పొలు నాగయ్య,బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## నల్లగొండ జిల్లాలో భానుడి ప్రతాపం

ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకీర్ /నల్లగొండ

జిల్లా/నాగార్జున సాగర్ నియోజకవర్గం/నిడమనూరు



నల్లగొండ జిల్లా లో భానుడి ప్రతాపానికి ప్రజలు ఇళ్లలోనుండి బయటికి రాలేకపోతున్నారు మే నెల కావడంతో ఎండలు మండిపోతున్నాయి అత్యధికంగా నల్లగొండ జిల్లాలో నిడమనూరులో 45 డిగ్రీలు దాటింది ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎండ వేడిమికి వాహనదారులు రోడ్ల మీద రాలేక రోడ్లు నిర్మానుష్యంగా ఉన్నాయి

## వైద్య ఆరోగ్య శాఖాధికారి శ్రీధర్ నీటి శుద్ధి కేంద్రాలు తనిఖీ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ చర్ల గ్రామం లో నడుస్తున్న

నీటి శుద్ధి కేంద్రాలు ( ఆర్వో ప్లాంట్ లు) మరియు పండ్ల రసాలు,డ్రింకులు తయారు చేయు కేంద్రాలను తనిఖీ చేశారు.వేసవి ఎండలు ఎక్కువ గా వుండుట వలన

గ్రామాలలో నీటి ద్వారా వ్యాపించే వ్యాధులు విరేచనాలు,టైఫాయిడ్,

మమ్స్ ( గవద బిళ్ళలు),శరీర నొప్పులతో కూడిన జ్వరాలు ఎక్కువ గా నమోదు అవుతున్నాయి.జ్యూస్ పాయింట్ లు తయారు చేసే డ్రింకు లలో వాడే పదార్థములు,రంగులు

వాడే నీరు మంచి ప్రమాణాలు పాటించాలి అని, ఫుడ్ అండ్ బెవేరేజెస్ పర్మిషన్ తప్పనిసరి గా తీసుకోవాలని సూచించారు.నీటి శుద్ధి కేంద్రాలు నీటి క్యానులు శుభ్రం చేసి, నీటి లో వుండే మినరల్స్ ప్రమాణాలకు తగినట్లుగా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డి.పి.ఎం.ఓ సత్య నారాయణ, హెల్త్సూపర్వైజర్ రాంప్రసాద్,ల్యాబ్ టెక్నీషియన్ గోపి తదితరులుపాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీ, ఇద్దరు వ్యక్తులు దూర్మరణం,ఒకరికి తీవ్ర గాయాలు.



ప్రజా గొంతుక ప్రతినిధి/వెంకటాపురం.

మంగళవారం సాయంత్రం సుమారు రాత్రి 9 నుండి 10 గంటల సమయంలో నేషనల్ హైవే 163 పస్రా నుండి తాడ్వాయి వెళ్లే మార్గం అటవీ శాఖ చెక్ పోస్ట్ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టి, ఇద్దరు దుర్మరణం పాలయ్యారు. ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. మృతి చెందిన ఇద్దరు వెంకటాపురం గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. వారు జ్యోతి కిరణ్, మరియు వెంకటేష్.అక్కడికక్కడే మృతి చెందగా వాజేడు గ్రామానికి చెందిన రక్షిత,అమ్మాయి తీవ్ర గాయాల పాలయ్యారు.వీరు తమ చదువు రీత్యా ఇంటర్మీడియట్ పరీక్షలు రాసి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది గుర్తు తెలియని వాహనం యొక్క వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## గిరిజన మోర్చ సమ్మేళనంలో పాల్గొన్న డాక్టర్ రవికుమార్ నాయక్



ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకీర్
/నల్లగొండ జిల్లా/నాగార్జున సాగర్ నియోజక వర్గం/ హాలియా

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ నల్గొండ పార్లమెంటు గిరిజన మోర్చా సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు మరియు నకిరేకల్ ప్రబారి డాక్టర్ రవికుమార్ నాయక్ మరియు భారతీయ జనతా పార్టీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి మరియుభారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్. గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ నాయక్ ,మరియు హుజూర్ నగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీలత రెడ్డి, బాలాజీ నాయక్, మోహన్ ,శంకర్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మే డే ప్రపంచ కార్మికుల దినోత్సవం

ప్రజా గొంతుక ప్రతినిధి /షేక్ షాకీర్ /నల్లగొండ జిల్లా/నాగార్జున సాగర్ నియోజక వర్గం /నిడమనూరు

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు మండలం నిడమనూరులో మేడే ను ఘనంగా నిర్వహించారు. నిడమనూరుమండల కేంద్రం లోని వివిధ రంగాలకు సంబంధించిన యూనిట్స్ దిమ్మల వద్ద సిఐటియు జెండాలను తోరణాలతో అలంకరించి,జెండాలను ఎగరేశారు.కార్మికుల ఐక్యతను చాటుతూ,మే డే విషిష్ఠతను నినాదాలు చేశారు.ఈ సందర్బంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్, సీఐటీయూ మండల కన్వీనర్ కోమండ్ల గురువయ్యలు మాట్లాడుతూ అమెరికా లోని చికాగో నగరం లో 1835 లో జరిగిన పెట్టుబడి దారుల కు కార్మికులకు మధ్య జరిగిన పోరాటం లో అనేకమంది కార్మికులు మరణించారని వారన్నారు.వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా,18గంటల పనివిదానాన్ని వ్యతిరేకిస్తూ 8గంటల పని విధానం కావాలని నాడు జరిగిన పోరాటం లో అమరుల నెత్తురు లో తడిసిన గుడ్డను కార్మికులు ఎత్తి నినదించారాని వారన్నారు.నాటి నుండి నేటివరకు కార్మికుల కొరకు కష్టజీవులకొరకు వారి సమస్యలు పరిష్కారం కొరకు పోరాడుతున్నదని వారన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులు సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్ లను తెచ్చిందని వారన్నారు. ప్రభుత్వరంగ సంస్థల ను కార్పొరేట్ల పరం చేస్తూ,కార్మికులతో వెట్టిచాకిరీ చేయించడానికి పాల్పడుతుందని, 8గంటల పనివిధానాన్ని రద్దుచేసి 12గంటల పనివిధానాన్ని అమలు కు కుట్రలు చేస్తుందన్నారు. అన్ని రంగాల కార్మికులకు, రైతులకు,పేదలకు దళితులకు,ప్రమాదకారిగా మారిన మతతత్వ బిజెపి పార్టీని ప్రజలు



కార్మికులు వ్యతిరేకించాలని, కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతున్న సిఐటియు పక్షాన నిలబడి సంఘటితంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కత్తిలింగారెడ్డి,సిపిఎం మండల కమిటీ సభ్యులు కుంచెం శేఖర్, మలికంటి చంద్రశేఖర్, కొండేటి సామంతు, కోదండ చరణ్ రాజు, వింజమూరు శివ,హమాలీ సంఘం నాయకులు బొడ్డు లింగయ్య,తోటపల్లి బాల నారాయణ,ముత్యాల కేశవులు,మిల్లు డ్రైవర్ నాయకులు గుత్తా శ్రీనివాస్ రెడ్డి, చంద్రయ్య,కృష్ణ,వాసు,నాగరాజు భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రామచంద్రయ్య,బండి రాంబాబు,ఎస్.కె మీరావాలి, గ్రామపంచాయతీ కార్మిక సంఘం నాయకులు వెంకటమ్మ,లతీఫ్, క్రాంతి,తదితరులు పాల్గొన్నారు.

### చికాగో పోరాటాల అమరుల

## పటిమస్ఫూర్తి.అంతర్జాతీయ 138వ.కార్మిక దినవోత్సవం

( మే డే ) ఐ ఎన్ టి యు సి.సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్

ప్రజా గొంతుక న్యూస్ :

మంచిర్యాల బుధవారం.శ్రీరాం పూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ శంకర్ రావు ఆధ్వర్యంలో ఐ ఎన్ టి యు సి.సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ముఖ్య అతిథిగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవ( మే డే ) ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ

మే డే రోజున 8 గంటల పని దినం కోసం చికాగో అమరవీరుల ప్రాణ త్యాగాలను స్మరించించుకుంటు వారి పోరాటాలను స్ఫూర్తి గా తీసుకొని

బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక కోడ్లను తీవ్రంగా వ్యతిరేకించాలని కార్మికులందరూ ఐక్యంగా వారి హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు . కార్మికులకు వ్యతిరేకంగా కేంద్రం లో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించి కార్మిక పక్షపాతి అయిన కాంగ్రెస్ పార్టీ ను కేంద్రంలో అధికారం లోకి తిసుకరవాలి అని . కాంగ్రెస్ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ గత ఏడాది సింగరేణి కార్మికులతో ఒక గంట సేపు కేటాయించి కార్మిక సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తాం అని హామీ ఇచ్చారని . అనేక ప్రభుత్వ రంగ సంస్థలను కాంగ్రెస్ పార్టీ స్థాపిస్తే ఇప్పుడు కేంద్రంలో అధికారం లో ఉన్న బీజేపీ ప్రభుత్వం వాటిని ప్రవేటు వ్యక్తులకు అంటగట్టి కార్మికుల ఉద్యోగులకు రక్షణ లేకుండా చేతునారని అన్నారు . చికాగో పోరాటాల పటిమ స్ఫూర్తి తో బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక కోడ్లకు వ్యతిరేకంగా కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.






ఈ కార్యక్రమంలో సెంట్రల్ నాయకులు శ్యామ్ , గరిగా స్వామి , తిరుపతి రాజు , భిం రవి మరియు బ్రాంచ్ నాయకులు పిట్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి చేస్తా,ఆశీర్వదించండి

బహుజన్ సమాజ్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి అయితరాజు అబ్బేందర్

భువనగిరి మే 1.ప్రజా గొంతుక ప్రతినిధి:

బహుజన్ సమాజ్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి అయితరాజు అబ్బేందర్ భువనగిరిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఉన్న కార్మికులకు ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు,తనను పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపిస్తే భువనగిరి పార్లమెంట్ ను ఈదేశంలోనే అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్,చిట్యాల ఐలమ్మ,దొడ్డి కొమరయ్య,బెల్లి లలిత స్ఫూర్తితో రాజకీయల్లోకి వచ్చానని,నిరుద్యోగ సమస్యలు,కాలుష్యం కోరల్లో నియోజకవర్గం కొట్టుమీట్టుడుతుందని,అన్ని రంగాల్లో వెనకబాటుకు గత పాలకులు కారణం అయ్యారని,కేంద్ర ప్రభుత్వంలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మరోసారి అధికారం ఇస్తే రాజ్యాంగాన్ని మార్చి,మనువాదాన్ని అమలు చేస్తారని ప్రజలు ఆలోచించాలని కోరారు,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆరు గ్యారంటీల పేరుతో అమలు చేయడంలో విఫలం అయ్యారని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చారాలని డిమాండ్ చేశారు,ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో బహుజన్ సమాజ్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు అత్యుత్తమ పాలనను అందించారని,తెలంగాణాలో బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కనకుంట్ల పాండు, జిల్లా ఉపాధ్యక్షులు బాసాని మహేందర్,జిల్లా కోశాధికారి కొరబోయిన పాండు,ఆలేరు నియోజకవర్గం ఇంచార్జి గంధమల్ల లింగస్వామి,భువనగిరి నియోజకవర్గ ఉపాధ్యక్షులు బర్రె నగేష్,జిల్లా మహిళా నాయకురాలు




బాకారం లావణ్య,సోషల్ మీడియా కన్వీనర్ చుక్క సుమన్, పోచంపల్లి మండల అధ్యక్షులు మీసాల సైదులు,తదితరులు పాల్గొన్నారు.

# అత్యుత్తమ ప్రతిభను కనపరిచిన సెయింట్ జోసఫ్ విద్యార్థులు

-ఫలితాల్లో నూటికి నూరు శాతం సాధించిన సెయింట్ జోసెఫ్ పాఠశాల

ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి )

మే 1 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం గ్రామపంచాయతీ లోని సెయింట్ జోసెఫ్ విద్యార్థులు విడుదలైన తెలంగాణ %బాజ % ఫలితాల్లో సెయింట్ జోసెఫ్ విద్యార్థిని విద్యార్థులు సంచలనం సృష్టించారు 10/10 గ్రేడులు ఏడుగురు విద్యార్థులు 9.0 పైగా గ్రేడులు 20 మంది విద్యార్థులు సాధించారు, గతం కంటే గొప్పగా అందరికన్నా మిన్నగా నిలిచింది సెయింట్ జోసెఫ్ పాఠశాల , ఈ సందర్భంగా అత్యాధునిక విద్యా విధానాలు అత్యుత్తమ అకాడమిక్ ప్రోగ్రాం అధ్యాపకుల విశేష కృషి ఈ సంచలనాలకు మూలమని సెయింట్ జోసెఫ్ పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి తెలిపారు .



## సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం.



నారి ఐలయ్య సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు

భువనగిరి మే 1..వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి

భూస్వామ్య కుటుంబంలో పుట్టి పెరిగిన జీవితాంతం పేదలు వ్యవసాయ కూలీల,కార్మికుల, పేద ప్రజల కోసం పనిచేసిన గొప్ప మహనీయుడు పుచ్చలపల్లి సుందరయ్య అని ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శం అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు లు అన్నారు

బుధవారం రోజున మండల కేంద్రంలో పుచ్చలపల్లి సుందరయ్య జయంతి ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూస్వామ్య కుటుంబంలో పుట్టి పెరిగిన పుచ్చలపల్లి సుందరయ్య పేద ప్రజలు వ్యవసాయ కూలీలు కార్మికుల కోసం తన జీవితాన్ని అంకితం చేశాడని అన్నారు ఉత్తమ పార్లమెంట్ సభ్యునిగా సైకిల్ పై వెళ్లి రాజకీయాల్లో అందరికీ ఆదర్శంగా నిలిచిన గొప్ప మహనీయుడని అన్నారు పిల్లలు పుడితే తనలో స్వార్థం పెరుగుతుందనే భావనతో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకుని తన జీవితం మొత్తం పేదల కోసం పనిచేసిన త్యాగమూర్తి అని అన్నారు స్వాతంత్ర ఉద్యమ సమయంలో బాల్యంలోనే ఉత్తేజితులై కమ్యూనిస్టు పార్టీకి ఆకర్షితులై దక్షిణ భారతదేశంలో సిపిఎం నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహనీయుడని సిపిఎం మొదటి జాతీయ కార్యదర్శిగా పనిచేశారని ఎంపీ ఎమ్మెల్యేగా పార్లమెంటు,అసెంబ్లీలో చట్టసభలకు వన్నెతెచ్చిన రాజకీయ సిద్ధాంతకర్త అని అన్నారు ఆయన స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమైందని ఆయన చూపిన దోపిడీ,పీడనలేని సమ సమాజం కోసం,కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించడమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్, కల్కురి రామచందర్, మండల కమిటీ సభ్యులు వాకిటి వెంకట్ రెడ్డి,కవిడే సురేష్,పట్టణ కార్యదర్శి గార్దసు నర్సింహ,నాయకులు దొడ్డి భిక్షపతి, వేముల నాగరాజు,ధ్యానబోయిన యాదగిరి,వేముల లక్ష్మయ్య,పోలేపాక గణేష్,వేముల జ్యోతి బస్,జరుగుమల్ల శ్రీకాంత్, రాపోతు వెంకులు, తదితరులు పాల్గొన్నారు

## పార్లమెంట్ ఎన్నికలలో ఫాసిస్ట్ బీజేపీని ఓడించాలని మేడే సందర్భంగా పిలుపు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

138వ మేడే సందర్భంగా దేశంలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలలో మతోన్మాద బిజెపి దాని మిత్రపక్షాలను ఓడించాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ చర్ల దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ పిలుపునిచ్చారు. ఈ రోజు ప్రపంచ కార్మిక దినోత్సవం 138 వ మే డే 1 సందర్భంగా కలివేరు మాజీ వార్డ్ మెంబెర్ బొర్ర సమ్మక్క అధ్యక్షతన జరిగిన కలివేరు గ్రామం లో సతీష్ ఎర్రజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక పోరాటాల ద్వారా కార్మికులు సాధించుకున్న 44 కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడు లుగా నిర్మించి కార్మికులకు తీరం ద్రోహం చేసిందని అన్నారు. బిజెపి పది సంవత్సరాల కాలంలో అనేక ప్రభుత్వరంగ సంస్థలు ఎల్ఐసి,ఎయిర్ పోర్ట్, ఓడరేవులు, రోడ్డు మార్గాలను పెట్టుబడిదారులైన అదాని,అంబానిలకు అప్పనంగా కట్టబెట్టిందన్నారు. నేడు దేశం లోమైనార్టీలు, క్రిస్టియన్లు, ఆదివాసీలు, గిరిజనులు, ఇతర వెనకబడ్డ వర్గాల పైన బీజేపీ-ఆర్ఎస్ఎస్ మతం పేరుతో దాడులు చేస్తున్నదని విమర్శించారు. దేశంలో మరొక్కసారి మోడీ అధికారంలోకొస్తే ప్రజల మాన, ప్రాణ, ఆస్తులకు రక్షణ ఉండదని, రైతాంగం పైన ఆర్థిక దాడి జరుగుతుందని, కార్పొరేట్ కంపెనీలకు దేశంలోని అడవులు, ఖనిజ సంపదనంత అప్పచెబుతుందని తెలిపారు.ఈ సందర్భంగా చికాగో అమరవీరులకు జోహార్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో సప్కా నగేష్ లక్ష్మి అశోక్,రవి సమ్మక్క వీరన్న బాబు సంతోష్ పండు అభినస్ తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కార్మికుల దినోత్సవ వేడుకలు (మే .డే)




ప్రజా గొంతుక న్యూస్.



మంచిర్యాల హమాలీ సంఘం ఆధ్వర్యంలో బుధవారం మేడే కార్యక్రమాన్ని సంఘం గౌరవ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పుదరి తిరుపతి , జెండా ఎగరవేసినారు అనంతరం మాట్లాడుతూ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా. కార్మికులందరూ కలిసికట్టుగా ఉంటూ తమ హక్కులను కాపాడుకోవాలని, హమాలీ కార్మికుల రేటు పెంపుకు ఎమ్మెల్యే.ప్రేమ్ సాగర్ రావు చేసిన కృషికి ప్రత్యేక మైనదని తెలియజేశారు హమాలీ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీగా బస్టాండు కూరగాయల మార్కెట్ ఏరియాగా ప్రధాన వీధిలో ర్యాలీ నిర్వహించినారు ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం .అధ్యక్షులు చిట్టవేని లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి బొడుకుంటి రామచందర్ టిపిసిసి. ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తూముల నరేష్ ఉపాధ్యక్షులు జోగుల సదానందం , కాంగ్రెస్ నాయకులు పుదరి ప్రభాకర్ అసంపల్లి నగేష్ హమాలీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న ఎం గోపిని పరామర్శించిన డాక్టర్ తెల్లం.



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాచల పట్టణం కొత్త కాలనీకి చెందిన ఎం గోపి అనారోగ్యంతో భద్రాచల పట్టణంలోని శ్రీ సురక్ష హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు హాస్పిటల్ కి వెళ్లి పేషెంట్ గోపి సహాయకులను పరామర్శించి డాక్టర్ లోకేష్ ని పేషెంట్ యొక్క ఉన్న ఆరోగ్య సమస్యలు తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు అలాగే కుటుంబ సభ్యులకు ఏదైనా అవసరం ఉంటే తెలియజేయమని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రత్నం రమాకాంత్,ఎం డి నవాబ్, చుక్క సుధాకర్, గాడి విజయ్, మాచినేని భాను తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ తోనే సాధ్యం

### -ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు

బ్లాక్ బి అధ్యక్షులు భరత్ కుమార్

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కులక్చర్ల మండల పరిధిలోని సాల్విడ్ గ్రామంలో చేవెళ్ల పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశాల అనుసారంగా బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్,ఎస్టి సెల్ అధ్యక్షులు సాల్విడ్ విట్టల్ నాయక్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కార్మికులతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 13న జరగబోయే చేవెళ్ల పార్లమెంటు ఎన్నికలలో ఎంపీ రంజిత్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి పథంలో నిర్వహించాలి అంటే ఇప్పుడు జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో ఎంపీ అభ్యర్థిని మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు,ఉపాధి హామీ కార్మికులు, తదితరులు ఉన్నారు.



## ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సందర్శించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు

### -ఎ. దిలీభన్ ఐ ఎ ఎస్

తొర్రూర్ మే 01(ప్రజా గొంతుక )

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకుడు ఎ. దిలీభన్ ఐ ఎ ఎస్ తొర్రూర్ ప్రోహబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేసి ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చిన నాటినుండి నేటి వరకు నమోదు చేసిన కేసుల వివరాలు, స్వాధీనం చేసుకున్న మద్యం మరియు నాటు సారాయి వివరాలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి ఎక్సైజ్ అధికారులు సిబ్బంది తో కలసి తొర్రూర్ మండల పరిధిలోని అమర్ సింగ్ తండా,బీముడు తండా, ఖాశి గూడం, అరిపిరాల తండలలో జరిపిన దాడులలో పాల్గొన్నారు. ఈ దాడులలో నాటు సారాయి తయారు చేస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులో కి తీసుకోని వారి నుచ్చి 40లీటర్ల నాటుసారాయి స్వాధీనం చేసుకొని,నాటుసారాయి తయారీకి ఉపయోగించే 680 లీటర్ల బెల్లం పానకాన్ని సంఘటన స్థలంలోనే ధ్వాంసం చేయటం జరిగింది. తొర్రూర్ స్టేషన్ నందు జరిగిన కేసుల నమోదు, రోజు వారి కార్యక్రమాల పై సంతృప్తి వ్యక్తం చేసి, ఎన్నికలు ముగిసే వరకు ఎక్సైజ్ నేరాలను నియంత్రిచాలని మద్యం యొక్క నిలువలను రోజువారీగా పరిశీలిచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు ఐ ఎ ఎస్ ఎ. దిలీభన్,ఆర్ నాగేందర్ రావు,వరంగల్ జోన్ అసిస్టెంట్ కమీషనర్ డి. శ్రీనివాస్ రెడ్డి,ఎన్ పోర్స్మెంట్ ఎ ఈ ఎస్ ఆర్. ప్రవీణ్,ఎ ఈ ఎస్ నాగేశ్వర్ రావు సీ ఐ ఎన్ ఫోర్స్ మెంట్, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ ఎస్ అనిత



ప్రజా గొంతుక న్యూస్ :

మంచిర్యాల. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ ఎస్ అనిత బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇందులో భాగంగా కార్యాలయంలోని ప్రోగ్రాం ఆఫీసర్స్, మినిస్టర్ స్టాఫ్ సిబ్బందితో సమీక్ష నిర్వహించి తగు సూచనలు జారీ చేశారు. సమయపాలన పాటించాలని, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ నుండి గాని, ఇతర పై అధికారులు అధికారుల కార్యాలయం నుండి వచ్చిన ఈ మెయిల్స్ కు మొట్టమొదట వెంటనే స్పందించాలని ఆదేశించారు. మరియు లోక్సభ ఎన్నికలలో భాగంగా పోలింగ్ స్టేషన్లకు కేటాయించిన వైద్య సిబ్బందికి వైద్యాధికారులు శిక్షణ ఇచ్చి కిట్స్ తయారు చేసుకోవాలని ఆదేశించారు. వడదెబ్బ కు సంబంధించిన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, అన్ని విభాగాలు సమన్వయంగా పనిచేస్తూ జిల్లాను రాష్ట్రంలో అన్ని టార్గెట్స్ లో ముందు ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వేశ్వర్ రెడ్డి సూపరింటెంట్ డాక్టర్ ఫయాజ్ ప్రోగ్రాం ఆఫీసర్, డాక్టర్ అనిల్ ప్రోగ్రాం ఆఫీసర్, బి. వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం నూతనంగా బాధ్యలలు చేపట్టిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ని ఘనంగా సన్మానించారు.

## మేడే గండీడ్ లో ఘనంగా నిర్వహించారు

ప్రజా గొంతుక న్యూస్

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో మేడే ప్రపంచ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా. నాయకులు మాట్లాడుతూ

నాడు చికాగో ఎగిరిన పోరు జెండా ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని కార్ల్ మార్క్స్ ఇచ్చిన నినాదం ప్రపంచ కార్మికులను ఉత్తేజపరిచి పోరాటంలోకి మరింత ముందుకు నడిపించింది 1886 కు ముందు ప్రపంచ వ్యాప్తంగా 18 గంటలు 16 గంటలు పని విధానాలు అమల్లో ఉండేవి యజమానులు కార్మికుల శ్రమలు దోచుకునేవారు, ఈ దోపిడీ విధానం పోవాలంటూ ప్రపంచ కార్మికులు అన్ని దేశాల్లో పోరాటాలు మొదలుపెట్టారు, అమెరికా దేశంలో షికాగో నగరంలోని గడియలలో కారా?నాల్లో పనిచేసే కార్మికులు తమకు పనికి తగ్గ వేతనం కావాలంటూ ధర్నా మొదలుపెట్టారు, ఈ నేపథ్యంలో అక్కడి యజమానులు భూస్వాములు కలసి కార్మికులను పనికి తగిన వేతనం ఇవ్వకుండా వారికి పట్టణ పెట్టుకున్నారు, వందలాదిమంది కార్మికులను అక్కడి భూస్వాములు చంపివేశారు, ఆ రక్తపు మడుగులోంచి కార్మికులు ఒకరు రక్తంతో తడిసిన తన చేతి రుమాలును తీసి కార్మిక జెండాగా పైకి ఎగరవేశారు, ఆనాటి నుంచి మే 1ని ప్రపంచ కార్మిక దినోత్సవంగా జరుపుకుంటున్నారు, అనేక మంది తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి శ్రమ దోపిడి పై విజయం సాధించారు, 1886 మే1 నుంచి ఎనిమిది గంటల పని విధానం అమల్లోకి వచ్చింది మే డే రోజ్ అంటేనే కార్మికుల పండుగ అన్ని వర్గాల కార్మికులు ఎంతో ఆనందంగా సంతోషంగా మేడే ఉత్సవాలను జరుపుకుంటారు, కార్మిక ఉద్యమంలో కార్మికుల హక్కులను నెరవేర్చే క్రమంలో ప్రాణాలను కోల్పోయి న వీరుల జ్ఞాపకాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు



ఈ కార్యక్రమంలో, సిఐటియు నాయకులు. వి భీమయ్య, గండీడ్ ఎంపిటిసి బాలయ్య, కే మహేందర్, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గుండాల చెన్నయ్య, వివేకానంద, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి జనార్ధన్ గౌడ్, బాల గోవిందు, ప్రధాన కార్యదర్శి పకీరయ్య, నరేష్, కిష్టప్ప, చిన్నమ్మ, మైపాల్ గౌడ్, భగవంతు గౌడ్, పి బాబు, అశోక్, కృష్ణయ్య గౌడ్, అంజి, చెన్నప్ప, సునీల్, చెక్క నర్సింలు, మల్లయ్య, మల్కయ్య, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు,

## మన్నె శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం



జిల్లేడ్ చౌదరిగూడ మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న యువనాయకులు మురళీకృష్ణ యాదవ్

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

జిల్లేడ్ చౌదరిగూడ మండలం తుంపల్లి, ఎల్కగూడ, వీరన్నపేట, పద్మారం గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి తరుపున స్థానిక మండల, గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన బీఆర్ఎస్ యువనాయకులు మురళీకృష్ణ యాదవ్. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని, ఆరు గ్యారంటీలతో మోసం చేసిన కాంగ్రెస్ పాలన గురించి ప్రజలు గ్రహించాలని సూచించారు. తెలంగాణ గళం పార్లమెంట్ లో ఉండాలి కాబట్టి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు.

## ముమ్మరంగా ప్రచారం.



హాజరైన కేశంపేట జెడ్పిటిసి

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

నియోజకవర్గ పరిధిలోని కొత్తూరు మండలంలో బుధవారం రోజు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి తరఫున ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇల్మూల్నర్వ గ్రామంలో విస్తృతంగా ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు.

## వీళ్లు పిల్లలుకాదు పిడుగులు..రింగులోకి దిగితే పంచ్‌లే.!

కుంగ్ ఫు పోటీల్లో సత్తా చాటిన షాద్ నగర్ విద్యార్థులు.

కట్టాస్ లో మెరుపులు మెరిపించిన షణ్ముఖ ప్రియా.

**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి:**

విద్యార్థులు చదువులోనే కాక క్రీడల్లో కూడా మంచి ప్రతిభ కనబరుస్తున్నారు. ముఖ్యంగా ఆత్మ రక్షణలో భాగంగా ఉన్న కరాటే పోటీల్లో సత్తా చాటారు. షాద్ నగర్ పట్టణానికి చెందిన విద్యార్థులు, చదువుతోపాటు కరాటేలో కూడా తమ ప్రతిభను కనబరుస్తున్నారు. ఇప్పుడున్న కాలంలో ముఖ్యంగా అమ్మాయిలకి ఆత్మ రక్షణ చాలా ముఖ్యం, వారు సొంతంగా వారిని కాపాడుకునే విధంగా తయారు కావాలి. దీనిలో భాగంగానే అమ్మాయిలు కూడా ఈ మధ్య మార్షల్ ఆర్ట్స్ నేర్చుకుంటూ.. ఆయా విభాగంలో జరిగే పోటీలలో పాల్గొని అవార్డులు కూడా గెలుచుకుంటున్నారు. ముఖ్యంగా అమ్మాయిలకు మార్షల్ ఆర్ట్స్ ఎంతో ఉపయోగకరంగా కూడా ఉంటుంది. దీనిలో భాగంగా వనపర్తి పట్టణంలో తెలంగాణ స్టేట్ లేవల్ కరాటే%ฉ%కుంగ్ ఫు ఆల్ ఛాంపియన్ ఆర్గనైజర్ శేఖర్ మాస్టర్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో భాగంగా షాద్ నగర్ పట్టణానికి చెందిన న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఇందులో భాగంగా కట్టాస్ విభాగంలో షణ్ముఖ ప్రియా అత్యుత్తమ ప్రతిభ కనబరచి మొదటి స్థానంలో నిలిచింది. రెండవ స్థానంలో చైతన్య,రాహుల్ మూడవ స్థానంలో నిలిచి ఔరా అనిపించారు. అనంతరం బహుమతులతో పాటు మెడల్స్,షిల్డ్ లు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాస్టర్ అహ్మద్ ఖాన్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హాజీ మాస్టర్,సలీమ్, ఉన్నారు.



## ఘనంగా మేడే ఉత్సవాలు

-ముఖ్యఅతిథిగా పాల్గొన్న కుందూరు రఘువీర్

ప్రజా గొంతుక/ ప్రతినిధి షేక్ షాకీర్ /నల్గొండ జిల్లా / నాగార్జునసాగర్ నియోజకవర్గం /హాలియా

నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియ పట్టణంలో ఐ.యన్.టీ.యూ.సి నియోజకవర్గ అద్యక్షులు షేక్ అన్వరుద్దీన్ అధ్వర్యంలో ప్రపంచ కార్మికదినోత్సవం మేడే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నల్గొండ పార్లమెంటు అభ్యర్థి కుందూరు రఘువీర్ ఐ.యన్.టీ.యూ.సి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యంపి అభ్యర్థి రఘువీర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే కార్మికుల,కర్షకుల పార్టి అని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణ,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు తుమ్మలపలిచంద్రశేఖర్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజారమేష్ యాదవ్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వేంపటి శ్రీనివాస్,మున్సిపల్ వైస్ చైర్మన్ చంద్రకళ ఆంజనేయులు,ఐ.యన్.టీ.యూ.సి నాయకులు చెన్న కృష్ణ,యుసుఫ్,అంజి, చాంద్ పాషా, ముస్తఫా, సైదా, వెంకట్ గౌడ్,కాశమ్మ,మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



# ఎఏ పేరుతో అదానీ, అంబానీలకు దేశ సంపదను దోచిపెడుతున్నారు

**టిపిసిసి స్టేట్ సెక్రెటరీ, దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ మంజులరెడ్డి**

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**

ప్రధాని మోదీ.. ఎఏ పేరుతో అదానీ, అంబానీలకు దేశ సంపదను దోచిపెడుతున్నారని టిపిసిసి స్టేట్ సెక్రెటరీ, దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ మంజులరెడ్డి ఫైరయ్యారు. బుధవారం పలు ప్రాంతాల్లో మే డే దినోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిపిసిసి స్టేట్ సెక్రెటరీ, దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ మంజులరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కార్మికులు అందరికీ కాంగ్రెస్ పక్షాన మే డే శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని చెప్పారు. ఇప్పటికే ఆర్టీసి లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతోపాటు రూ.500కి గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని చెప్పారు. పేదలకు రూ.10 లక్షల ఆరోగ్య శ్రీ ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామన్నారు. కార్మికుల సంబంధించి చాలా కార్యక్రమాలు చేస్తున్నామని టిపిసిసి స్టేట్ సెక్రెటరీ, దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ మంజులరెడ్డి చెప్పారు. భవిష్యత్ లో రూ.4 వేల పెన్షన్ ఇవ్వడంతో పాటు కొత్త పెన్షన్ లు మంజూరు చేస్తామని తెలిపారు. నూతన రేషన్ కార్డులు ఇచ్చే విధంగా చర్యలు చేపడతామని చెప్పారు. దక్షిణ భారతంతోపాటు ఉత్తారాన కూడా బీజేపీని వ్యతిరేకిస్తున్నారని.. దాంతో ఆ పార్టీకి ఓటమి భయం పట్టుకుందన్నారు. రిజర్వేషన్లు తొలగించే కుట్ర చేస్తున్నారని చెప్పారు. ప్రధాని స్థాయి వ్యక్తి.. కాంగ్రెస్ కు ఓటు వేస్తే.. అర్బన్ నక్సలిజం వస్తుందని, ముస్లింలకు ఆస్తులు పోతాయంటున్నారని ఆమె మండిపడ్డారు. రాష్ట్రానికి ప్రధాన మంత్రి మోదీ వచ్చి ఆర్ఆర్ టాక్స్ అంటున్నారు. మీరు ఎఏ పేరుతో అదానీ, అంబానీలకు దేశ సంపదను దోచిపెడుతున్నారని ఫైరయ్యారు. 10 సంవత్సరాలు మీరే అధికారంలో ఉన్నారు.. తెలంగాణకు ఏం చేశారని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆమె నిలదీశారు. బీజేపీ, బీఆర్ఎస్ లకు ఓటు వేస్తే వేస్ట్ అవుతుందని... వారి కుట్రలు ప్రజలు గమనించాలని కోరారు.



కాంగ్రెస్ పార్టీ కుల గణన చేస్తుంటే..దానికి వ్యతిరేకంగా సుప్రీం కోర్టులో అఫిడవిట్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు మద్దతుగా రాష్ట్రంలో ఉన్న అన్ని పార్లమెంట్ అభ్యర్థిలు గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని టిపిసిసి స్టేట్ సెక్రెటరీ, దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ మంజులరెడ్డి అన్నారు.

## మానవత్వం చాటిన తోటి మెకానిక్ సోదరులు



**ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్**

మునుగోడు మండలం ఇప్పర్తి గ్రామానికి చెందిన వర్గాల ప్రవీణ్ చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో బైక్ మెకానిక్ గా పనిచేస్తున్నాడు. తన ఇంటినుంచి చౌటుప్పల్ కు వస్తున్న క్రమంలో నారాయనపురంలో ప్రవీణ్ కు గత ఏప్రిల్ నెలలో ఆక్సిడెంట్ ఐనది. అతని ఆర్థిక పరిస్తితి సరిగా లేదని తెలుసుకొని చౌటుప్పల్ బైక్ మెకానిక్ యూనియన్ సభ్యులు అందరు కలిసి హాస్పిటల్ కర్చుల కోసం ప్రవీణ్ కు తన వంతు సహాయం చేశారు. యూనియన్ ఆద్యక్షులుబోయయాదయ్య, ఉపాధ్యక్షులువినుకొండశ్రీధర్,ప్రదానకార్యదర్శి పాకరాము యాదవ్,ప్రచార కార్యదర్శి సురుకంటిజానారెడ్డి,అంజనేయులు చారి,అలామ్ కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అభినందనలు తెలియజేసిన ఎమ్మెల్యే వివేకానంద్...



**తెలంగాణ ఎస్ ఎస్ సి 2024 లో త్రివేణి చింతల్ విజయభేరి..**

**ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్**

తెలంగాణ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో త్రివేణి చింతల్ విద్యార్థులు విజయదుందుభి మోగించారని త్రివేణి చింతల్ ప్రిన్సిపల్ సుబ్బారావు తెలిపారు.

త్రివేణి చింతల్ విద్యార్థులు అత్యధికంగా 8 మంది 10/10

జి పి ఎ సాధించారని 9.8 పైగా 7 గురు విద్యార్థులు సాధించారని

9 పైగా జిపిఎస్ సాధించిన విద్యార్థులు 42 అని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్ పూల బొకే లతో 10/10 సాధించిన విద్యార్థులు యశ్వంత్ చౌదరి, లహరి, అభినవ్ సాకేత్ రెడ్డి, శ్రీవిద్య , సాయి మనోహిత, శ్రీ చక్ర సుధన్వ, భార్గవి, సాత్విక్ లకు అభినందనలు తెలియజేశారు.

ఆల్వాల్ జోనల్ ఇంచార్జ్ వెంకట్రావు మాట్లాడుతూ ఏ 1, ఏ 2 గ్రేడులు మొత్తంగా 309 వచ్చాయని మ్యాథ్స్ ఏ 1, ఏ 2 గ్రేడులు మొత్తంగా 42, సైన్స్ ఏ 1, ఏ 2 గ్రేడులు మొత్తంగా 52 సోషల్ లో ఏ 1, ఏ 2 గ్రేడులు మొత్తంగా 59 వచ్చాయని తెలియజేశారు. కార్యక్రమంలోఈ కార్యక్రమంలో క్యాంపస్ ఇంచార్జ్ క్రాంతి, ఇన్చార్జీలు వనిత, మీనా, చిన్నారావు తదితరులు లు పాల్గొన్నారు.

# గ్రామాలలో జోరు అందుకున్న కాంగ్రెస్ ప్రచారం

**వంశి చందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి**

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**

**పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి**

**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి**

షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరు అందుకుంది. కాంగ్రెస్ ప్రచారానికి గ్రామాలలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశిచంద్ రెడ్డి గెలుపు కోసం కొందురు మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా "ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన అందిస్తుందన్నారు, తప్పకుండా కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు." "మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో బిజెపి, బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. కొందుర్గు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తామని ప్రజలు చెబుతున్నారని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి, బీఆర్ఎస్ పార్టీలకు ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలన్నారు."ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ... బిఆర్ఎస్ రాష్ట్రంలో అవినీతి పాలన కొనసాగించిందని బిజెపి అంటేనే మతతత్వ పార్టీ అని అన్నారు. దేశంలో మోడీ అరాచకపు పాలన కొనసాగించారు, మత పిచ్చితో విభేదాలు సృష్టిస్తున్నారు, 10 సంత్సరాలలో బీజేపీ ఏ ఒక్కరికి న్యాయం చేయలేదు ఈడ కేసీఆర్, ఆడ మోడీ ఇద్దరు మన జీవితాలను ఆగం చేసిన్రు, మనం వాళ్ళకి బుద్ధి చెప్పాలంటే మీరు అందరూ ఏకమై కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుందర్ రెడ్డి, కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## ఘనంగా గుర్రంపోడులో మే డే ఉత్సవాలు...



**ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..**

మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు బుధవారం మేడే జెండాను ఎగరవేసి అనంతరం మాట్లాడారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వనమాల కామేశ్వర్ సిఐటియు మండల అధ్యక్షుడు పగిడిమర్రి సర్వయ్య ఉమామహేశ్వరరావు లింగయ్య మల్లయ్య ఆంజనేయులు ప్రకాష్ యాదమ్మ ఈదయ్య వెంకటయ్య శంకర్ రాము కొండయ్య తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్.మునిగిపోయిన పడవ

**కాంగ్రెస్ మునుగబోతున్న పడవ.**

**ఎన్ని కుట్రలు చేసినా చేవెళ్ల పార్లమెంట్ లో బీజేపీ గెలుపును ఎవ్వరు ఆపలేరు.**

**బిజెపి సీనియర్ నాయకులు కొండా సంగీతా రెడ్డి.**

**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి**

రంగారెడ్డి జిల్లా:బీఆర్ఎస్.మునిగిపోయిన పడవ అని,ఇక కాంగ్రెస్ మునుగబోతున్న పడవ అంటూ హేద్దేవా చేశారు బిజెపి సీనియర్ నాయకులు కొండా సంగీతా రెడ్డి. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి శ్రీమతి కొండా సంగీతా రెడ్డి చేతుల మీదుగా మియాపూర్ లో భారతీయ జనతా పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సంగీత రెడ్డి మాట్లాడుతూ... శేర్లింగంపల్లి అసెంబ్లీలో బిజెపి నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా ప్రతి ఓటర్ ని కలిసి కమలం పువ్వు గుర్తుకు ఓటేసే విధంగా కృషి చేయాలని కోరారు. గత 10 సంవత్సరాల్లో కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయడం,గత నాలుగు నెలల ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ఏ యొక్క హామీని నెరవేర్చలేదని మండిపడ్డారు. చేవెళ్ల పార్లమెంట్ లో ఎక్కడ ప్రచారం చేసిన నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తామని,కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపిస్తమని అన్ని వర్గాల వారు చెప్పడం సంతోషంగా ఉందని అన్నారు. కాబట్టి మనమందరం కలిసి రానున్న ఈ పది రోజులు ఇంటింటికి వెళ్లి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసే విధంగా ప్రచారం చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జ్ శ్రీమతి అనిత రెడ్డి,బీజెపి రాష్ట్ర నాయకులు ఎర్రగుడ్ల ప్రభాకర్ యాదవ్,శేరిలింగంపల్లి అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ రాఘవేంద్ర రావు,మియాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు మాణిక్ రావు,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు శ్రీధర్ రావు,మాదాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు మధనాచారి,

బీజేపి జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి బుచ్చి రెడ్డి,మహిపాల్ రెడ్డి,ఓబీసీ మోర్చా జిల్లా



అధ్యక్షులు నాగేశ్వర్ గౌడ్,బీజేపి రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యులు మనోహర్,బీజేపి జిల్లా అధికార ప్రతినిధి మారం వెంకట్,బీజేపి డివిజన్ అధ్యక్షులు రామ్ రెడ్డి,ఆంజనేయులు,రాజుశెట్టి,మజ్దూర్ మోర్చా జిల్లా కన్వీనర్ వరప్రసాద్,ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీశైలం కురుమ , బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కైతాపురం జితేందర్,ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి విజేందర్,బీజేపి సీనియర్ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## పేగడ బిక్షపతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ గెలుపుకు సన్నాహక సమావేశం



**ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి) మే 1/**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం చుంచుపల్లి మండల పరిధిలోని రుద్రంపూర్ గౌతమ్ పూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుమ్మడి శ్రీనివాస్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునుకు సన్నాహక సమావేశమును ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పేగడ బిక్షపతి పాల్గొని ఆయన మాట్లాడుతూ వామ పక్షాలు బలపరుస్తున్న ఖమ్మం ఎంపీ రామా సహాయం రఘురాం రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ కార్యకర్తలు , ఐఎన్టీయూసీ నాయకులు సైనికుల్లా పనిచేసి అత్యధిక మెజారిటీ కృషి చేయాలని ఆయన కోరారు . ఈ కార్యక్రమంలో ఆధార్ కొమురయ్య ,జిదుల రాజేశ్వరరావు , వినయ్ , చిన్ని , ఏలియా , నరేందర్ , యాకూబ్ , మొగిలి , నిరంజన్ , చింటూ , కొమురయ్య తదితరులు పాల్గొన్నారు

# మేడే సాల్కార్ పేట్ లో ఘనంగా నిర్వహించారు

**ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ మే 1**

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోని భవననిర్మాణ కార్మికసంగం మేడే సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు జెండాఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు పకీరయ్య మాట్లాడుతూ 1886 లో అమెరికా లోని ఛిగగో నగరంలో కార్మికులు ప్రాణాలు తెగించి 8గంటల పనిదినం కోసం ఉద్యమ ఫలితమే మేడే గ జరుపుకోవడం జరుగుతుంది అని కార్మికులను ఉద్దేశించి మాట్లాడినారు. ఈ కారిక్రమములో. గండీడ్ మండల భవన నిర్మాణ కార్మికసంగం అధ్యక్షులు జి. చెన్నయ్య. గండీడ్ మండల పి ఏ సీ యస్ చెర్మన్ లక్ష్మినారాయణ, సాల్కార్ పేట్ ఎంపీటీసీ వెంకటేష్, మాజీ సర్పంచ్ ఏ. జితేందరరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ చెన్నమ్మ, గండీడ్ సీఐటీయూ నాయకులు . భీమయ్య. వివేకానంద. బి. .వెంకటయ్య. జి. బాలయ్య. జి. వెంకటయ్య. చిట్యాల వెంకటయ్య. చిట్యాల బసయ్య.సీ.నగేష్ మహిళా కార్మికులు. తదితరులు పాల్గొన్నారు పాలుగోన్నారు.



# పాలకుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా గూడూరు లెనిన్

ప్రజా గొంతుక /పాలకుర్తి/ జనగామ,మే 01

పాలకుర్తి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ కు అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత, ఉన్నత విద్యావంతుడు గూడూరు లెనిన్ ను మండలంలోని 25 మంది జర్నలిస్టులు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రధాన కార్యదర్శి గా మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ చెరిపెల్లి అశోక్, గౌరవ అధ్యక్షులుగా మాసంపెల్లి నాగయ్య లను ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు గూడూరు లెనిన్ మాట్లాడుతూ చిన్నా పెద్దా అనే పక్షపాతం లేకుండా ప్రతి ఒక్క జర్నలిస్టుతో సమభావం పాటిస్తూ జర్నలిస్టు ల సమస్యల సాధనకై కృషి చేస్తూ ప్రెస్ క్లబ్ అభివృద్ధి పాటుపడతానని తన ఎన్నికకు సహకరించిన జర్నలిస్టు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యక్షులుగా బండిపెల్లి మధు, గాదెపాక కిరణ్, సహాయం కార్యదర్శిగా గజ్జి సంతోష్, కోశాధికారిగా కొత్తకొండ వాసు, కమిటీ సభ్యులుగా మారోజు భాస్కరా ఛారి, కమ్మగాని వెంకటేశ్వర్లు,

తూటి పరశరాములు, కోతి సుధాకర్, వన్నాల ధనుంజయ, అబ్బోజు యాకస్వామి లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు కమ్మగాని నాగన్న, గుమ్మడి రాజుల సాంబయ్య పాల్గొన్నారు.





# కార్మిక సమ్మె 8 గంటల పని హక్కులను హరిస్తున్న మోడీ ఫాసిస్టు పాలన తిప్పి కొట్టండి.

-ఐ ఎఫ్ టి యు పాలేర్ ఏరియాకమిటీ కార్యదర్శి పగిడికత్తుల రామదాస్....

ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం

ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా 138 వ,మేడే ని నేలకొండపల్లి మండలంలో తెలంగాణ ప్రగతిశీల భవన మరియు ఇతర నిర్మాణ రంగ కార్మికుల ఆధ్వర్యంలో రామచంద్రపురం, ముజ్జిగూడెం, బైరవనపల్లి,నేలకొండపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల,పిఎస్ఆర్ సెంటర్ నందు తెలంగాణ ప్రజల భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు ఐ.ఎఫ్.టీ.యు అరుణ పథకాన్ని ఎగరవేయడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐ,ఎఫ్,టీ,యు పాలేరు ఏరియా కమిటీ కార్యదర్శి పగిడికత్తుల రామదాస్ మాట్లాడుతూ... దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన పదేళ్ల కాలంలో కార్మికుల శ్రమను దోచుకోవటం కోసం పెట్టుబడిదారులకి అంబానీ అదానీ వంటి వాళ్లకి అనుకూలంగా 44 కార్మిక చట్టాలల్లో 29 చట్టాలను నాలుగు కోడలుగా మార్చి 15 చట్టాలను అడ్రస్ లేకుండా చేశారు. ఈ నాలుగు లేబర్ కోడ్స్ లో కార్మిక సమ్మెపై అనేక ఆంక్షలు మరియు 8 గంటలకన్నా అధిక పని గంటలు చేయించుకోవచ్చని నిబంధన ఫిక్స డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ వంటి కార్మిక వ్యతిరేక విధానాలను ఈ నాలుగు లేబర్ కోర్సులు పొందుపరిచారు ఎనిమిది గంటల పని స్థానంలో 12 గంటలు పనిచేయచ్చునే నిబంధన తీసుకొచ్చిన తర్వాత అడ్డు అదుపు లేకుండా కార్మిక వర్గాన్ని దోచుకోవడానికి అవకాశం కల్పించినట్లే, కరోనాకాలంలో కార్మికులకు పైసా ఖర్చు పెట్టని మోడీ పెద్ద పారిశ్రామికవేత్తలకు అనేక రాయితీలు కల్పించినారు ప్రభుత్వ రంగ సంస్థల్లో ఎల్ఐసి బ్యాంకింగ్ రైల్వే రోడ్లు విమానాయాలు, నౌకలు నౌకాశ్రయాలు వంటి వాటిని రక్షణ రంగాలను ప్రైవేటు వారికి కట్టపెడుతూ, ధనికులని ఇంకా ధనికులుగా పేదలని మరింత పేదలుగా మారుస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి చికాగో నగర కార్మికుల మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం చైతన్యవంతమై హక్కుల రక్షణకై పోరాడాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల భవనిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ఎస్కే యాకోబు హుస్సేన్, దాసరి వంశీ, నవెల శ్రీనివాసులు పగిడికత్తుల సాలయ్య, పి వెంకట్, పెదపాకవెంకన్న రాజపుత్ర జనార్ధన్, పిచ్చయ్య,సట్టు శీను, నాగరాజు, బి వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు..



# మే డే స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై కార్మికులు ఉద్యమించాలి..

మనోహరాబాద్ 01మే(ప్రజా గొంతుక)

మే డే స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై కార్మికులు ఉద్యమించాలని మెదక్ జిల్లా గ్రామ పంచాయతీ జిల్లా కార్యదర్శి అసిఫ్ డిమాండ్ చేసారు.ప్రపంచ కార్మిక దినోత్సవం మే డేను పురస్కరించుకొని బుధవారం మనోహరబాద్ కేంద్రంతో పాటు మండలంలోని కూచారం,కాళ్ళకల్,ముప్పిరెడ్డిపల్లి,కోనాయిపల్లి గ్రామాలతో పాటు ఇండస్ మెడికేర్ కంపెనీ,కాళ్ళకల్ విద్యుత్ ఏఈ కార్యాలయం దగ్గర సీఐటీయూ జెండాలను ఎగరవేయడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ జిల్లా కార్యదర్శి అసిఫ్ మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్లు రద్దయ్యే వరకు పోరాడాలని,కార్మికులకు కనీస వేతనం 26 వేలు సాధించుకునే వరకు,ప్రభుత్వ రంగాన్ని కాపాడుకునే దిశగా సిఐటియు పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.1886 మే 1 న చికాగో నగరంలోని హే మార్కెట్లో 8 గంటల పని దినం కోరుతూ లక్షలాదిమంది కార్మికులు ప్రదర్శన చేయగా,ఆనాడు పాలకవర్గం ఆదేశాలతో పోలీసులు ప్రదర్శన కారులపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపారని,ఆ పోరాట ఫలితంగానే ఈరోజు 8 గంటల పని దినం చట్టబద్ధం చేయబడిందని,1890 మే 1న అమెరికా కార్మిక సంస్థ ప్రతి ఏటా మే 1న కార్మిక దినోత్సవాన్ని జలపాలని పిలుపునిచ్చినట్లు వారు గుర్తు చేసారు.అప్పటి పోరాటాల ఫలితంగానే ప్రపంచ కార్మిక వర్గానికి కొన్ని హక్కులు దక్కాయన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 44 రకాల కార్మిక చట్టాలను రద్దు చేసి,వాటిని నాలుగు లేబర్ కోడ్ లుగా కుదించిందన్నారు.ప్రభుత్వ రంగమంతా ముఖ్యంగా రైల్వేలు,విద్యుత్,ఆర్టీసీ లాంటి అనేక ప్రభుత్వ రంగాలన్నీ ప్రైవేటు రంగాలకు అప్ప చెప్పేందుకు బిజెపి పార్లమెంటులో చట్టాలు చేసే కుట్రపన్నుతుందని వారన్నారు.ప్రభుత్వ సెలవు ఇవ్వకుండా అనేక పరిశ్రమలు, ప్రభుత్వ కార్యాలయంలో అసంఘటిత కార్మికులు,కింది స్థాయి కార్మికులతోటి మే డే రోజున కూడా ఉదయం నుంచి సాయంత్రం వరకు వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని వారన్నారు.లేబర్ అధికారులు తనిఖీలు చేసి ఆ సంస్థల మీద కఠిన చర్యలు తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో అశోక్,సునీల్,శ్రీను,స్వామి,వివిధ రంగాల కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



# శంషాబాద్ లో ఘనంగా మేడే వేడుకలు

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

శ్రమ జీవుల నెత్తుటి రక్తం చిందించి,మానవాళికి హక్కులను అందించిన మే డే ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు,వాడ వాడల జరుపుకున్న కార్మికులు.,1876లో అమెరికా దేశం చికాగో నగరంలో 8 గంటల పని దినాల కోసం సాగిన పోరాటం నాటి పాలకుల తుపాకీ తూటాలకు బలి అయిన కార్మికుల రక్తంతో తడిసిన గుడ్డ ఈ ఎర్ర జెండా ఈ జెండా నీడలో ఎన్నో దేశాల కార్మిక వర్గం సంఘటితమై కార్మిక హక్కులను సాధించుకున్న చరిత్ర మేడే దని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు అన్నారు

శంషాబాద్ మండల కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు అన్నపు ప్రభు నాయకత్వంలో నిర్వహించిన మేడే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పర్వతాలు హాజరయ్యారు ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించి అనంతరం కార్మికులతో మాట్లాడారు

మేడే స్ఫూర్తితో ప్రపంచంలో ఎన్నో దేశాలలో కార్మిక పోరాటాలు విజయవంతం అయ్యాయి సోషలిస్టు దేశాలు ఆవిర్భవించాయని ఆయన తెలిపారు

శ్రమ జీవి లేకపోతే సమాజం లేదని శ్రమ అనేది లేకపోతే ఉత్పత్తి లేదు ఉత్పత్తి లేకపోతే ప్రపంచమే లేదు అని అలాంటి ఉన్నతమైన పని చేస్తున్న శ్రమజీవిని గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉందని ఆయన అన్నారు

శ్రమ దోపిడీ లేని రాజ్యాన్ని నిర్మించాలని కలలగంటున్న ఏఐటియుసి ఆ వైపున ప్రయాణం జరుగుతుందని కార్మిక వర్గం చైతన్యంతో పెట్టుబడిదారు సమాజాన్ని అర్థం చేసుకొని కార్మిక పోరాటాలు నిర్వహించాలని ఆయన అన్నారు

దోపిడి రాజ్యం ఉత్పత్తిని సృష్టిస్తున్న శ్రమజీవులను పట్టించుకోకుండా ఉత్పత్తి మీద పెత్తనం చేస్తున్న దోపిడి వర్గాలకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వాలు ఉన్నంతకాలం శ్రమజీవులకు న్యాయం జరగదని శ్రమజీవుల రాజ్యం ఏర్పడే వరకు కార్మికుడు నిరంతరం పోరాటాల వైపు ఉండాలని ఆయన తెలిపారు

ఆ పోరాటాలకు మేడే ఒక వేదిక అవ్వాలని మేడే రోజును పోరాట దినంగా దీక్షా దినంగా భావించి భవిష్యత్తు పోరాటాలకు కార్యాచరణ రూపొందించుకోవాలని ఆయన అన్నారు

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి సిపిఐ జిల్లా సమితి సభ్యుడు ఆరు యాదగిరి ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు అన్నపూ ప్రభు ఏఐటియుసి కార్యదర్శి రాజు కుమార్ భవన నిర్మాణ కార్మికులు హమాలీ కార్మికులు పాల్గొన్నారు



# మానవత్వాన్ని చాటిన మారుపాక బ్రదర్స్..



ప్రజా గొంతుక న్యూస్ /హాలియా/తెలంగాణ బ్యూరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్..

వేసవి దాహానికి అల్లాడిపోతున్న ప్రజలకి హాలియా సెంటర్లో దాతృత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాగి జావా పంపిణీ కార్యక్రమాని ప్రారంభించిన దాత కీర్తిశేషులు మారుపాక చంద్రయ్య 3 వ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు మారుపాక మల్లికార్జున్ గౌడ్ (ధరణి ట్రావెల్స్), మారుపాక నాగరాజుగౌడ్ (గాయత్రి ట్రావెల్స్) గారి ఆధ్వర్యంలో దాతృత ఫౌండేషన్ ద్వారా రాగి జావా పంపిణీ చేశారు. వారికి వారి కుటుంబానికి దాతృత ఫౌండేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో పదికి పది జీపీఏ సాదించిన పందులఅనుష



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామ ఉన్నత పాఠశాలలో 10/10 జీపీఏ సాదించిన విద్యార్ధిని పి.అనుష మరియు ఇతర విద్యార్థులకు స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రదానోపాధ్యాయులు,దుర్గయ్యకైరంకొండఅశోక్,ధశరద,చంద్రశేఖర్,కిశోర్,విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పార్థివదేహానికి నివాళి అర్పించిన మన్నెం రంజిత్ యాదవ్



ప్రజాగొంతుక ప్రతినిధి షేక్ షాకీర్ నాగార్జునసాగర్ నియోజకవర్గం

నల్లగొండ జిల్లాఅనుముల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన పంగ మల్లిఖార్జున్ అనారోగ్య సమస్యతో మరణించిన విషయాన్ని తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళిఅర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన

బిజెపి రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్

ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు చింతల వెంకటేశ్వర్లు,నల్లమెట్టి భాస్కర్, కుంటిగొర్ల రాజశేఖర్, పట్నం నాగరాజు, మన్నెం శంకర్, నామ రాంబాబు మరియు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

## బీజేపీలో చేరిన గాజుల రామారం డివిజన్ బీఆర్ఎస్ కార్యకర్తలు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం

గాజులరామార%శీ% డివిజన్ బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి అధ్యక్షతన ఉషోదయ కాలనీ కమిటీ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నుండి బిజెపిలో చేరిక సందర్భంగా ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ సమక్షంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపిలో చేరారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ రావుల శేషగిరి రావు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ లో బిజెపి అభ్యర్థికి అత్యధిక మెజార్టీ తీసుకువస్తామని రాబోయే కార్పొరేటర్ ఎన్నికల్లో 8 సీట్లు బిజెపి గెలుస్తుందని 2029లో కుత్బుల్లాపూర్ లో బిజెపి జెండా ఎగరవేస్తామని రావుల శేషగిరి రావు ధీమా వ్యక్తం చెసారు.ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ మాట్లాడుతూ దేశంలో మోడీ నాయకత్వాన్ని బలపరచాలని వచ్చేది మూడోసారి మోడీ ప్రభుత్వమే అని తప్పకుండా అందరూ కమలం గుర్తుకు ఓటు వేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# ప్రపంచ గతిని మార్చిన రోజు మేడే

**సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు శ్రీను నాయక్**

**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి**

ప్రపంచ గతిని మార్చిన రోజు మేడే అని సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు శ్రీను నాయక్ అన్నారు.ఈరోజు మేడేను పుష్కరించుకొని ఫరూఖ్ నగర్ మండల చింతగూడెం గ్రామం సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మేడైన ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు శ్రీను నాయక్ హాజరై మాట్లాడుతూ మాట్లాడుతూ 1886 లో 18 గంటల పనిని 8గంటలకు తగ్గించాలని అమెరికా దేశంలో చికాగో నగరంలో జరిగిన పోరాటంలో కార్మికులు వేలాది మంది చనిపోయిన ఏరులై పారుతున్న వారి రక్తం లో పుట్టింది ఎర్రజెండా అని ఆ పోరాటంలో 8గంటల పని దినాలు సాధించుకున్నారు. అందుకే మే 1న కార్మికుల పండుగగా ప్రపంచ వ్యాప్తంగా నేడు మేడే ను జరుపుకుంటున్నారు. ఆనాడు పోరాడి సాధించుకున్న 8గంటలు పని దినాలను నేడు కేంద్రంలో వున్న బిజెపి ప్రభుత్వం12 గంటలు పని దినాలు మళ్ళీపెంచింది కార్మిక చట్టాలను 4లేబర్ కోర్డులుగా మార్చి కార్మిక హక్కులను. కలరాసింది బిజేపీ నరేంద్ర మోది ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు కనీస వేతన చట్టం ప్రకారంగా ప్రతి కార్మికుడికి 24000 రూపాయలు ఈయ్యాలని చట్టంలో వున్న బీజేపీ ప్రభుత్వం అమలు చేయడం లేదు ప్రభుత్వ రంగ సంస్థలు మొత్తం ప్రైవేటు వ్యక్తులకు అప్ప చెప్పుతున్నారు. రాజ్యాంగం మార్చే ప్రయత్నం చేస్తున్నారు. కాబట్టి మన హక్కుల రక్షణకోసం సీపీఎం పార్టీ ప్రజా సమస్యలను కార్మిక హక్కులను కాలరాస్తున్న. బిజెపి పార్టీని కేంద్రం లో ఓడించాలని సరిపోతాయి కార్మిక



చట్టాలు ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి శంకరమ్మ. వెంకటేష్, శంకరయ్య, శ్రీకాంత్ రెడ్డి, మల్లారెడ్డి,కిరణ్,చెన్నయ్య, సత్యం, మణికాంత్,తరుణ్, రమేష్, శ్రీను,విజయ్ గౌడ్, యాదయ్య, నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఖేలో ఇండియా ఖోఖో సెంటర్ కోచ్‌ను సత్కరించిన ఒలంపిక్ సంఘం కార్యదర్శి జనార్ధన్ రెడ్డి

**ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్**

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ లోని తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణంలోని ఖేలో ఇండియా ఖోఖో సెంటర్ కోచ్, మాజీ భారత ఖోఖో జట్టు క్రీడాకారుడు గెల్లు మధుకర్ యాదవ్‌ను ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్ధన్ రెడ్డి సత్కరించారు. బుధవారం కరీంనగర్ లో ఆయనను మధుకర్ మర్యాద పూర్వకంగా కలిసారు. సుల్తానాబాద్‌లో ఖేలో ఇండియా ఖోఖో సెంటర్ నడుస్తున్న తీరును జనార్ధన్ రెడ్డికి వివరించారు. ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం నుంచి ఖేలో ఇండియా ఖోఖో సెంటర్‌కు సహాయ సహకారాలు అందిచాలని మధుకర్ ఆయనను కోరారు. ఈ సందర్భంగా జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ,సుల్తానాబాద్ ఖోఖో క్రీడకు పుట్టినిల్లు అని అలాంటి సుల్తానాబాద్‌కు ఖోఖో సెంటర్ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయడం అభినందనీయమన్నారు. పెద్దపల్లి జిల్లా క్రీడాకారులు సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతర్జాతీయ క్రీడాకారుడు కోచింగ్ ఇవ్వడం సంతోషకరమైన విషయమన్నారు. ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం నుంచి సెంటర్‌కు ఎలాంటి సహాయ సహకారాలు అందించడానికైనా సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా జూడో సంఘం ప్రధాన కార్యదర్శి సిలివేరి మహేందర్,



పలువురు పాల్గొన్నారు

# 138 వ మే డే అమరవీరుల స్ఫూర్తితో హక్కులకై పోరాడుదాం

**అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా కార్యదర్శి కల్లూరు కిషోర్**

**ప్రజా గొంతుక మే 1 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి :**

ములకలపల్లి మండలంలో ముకమామిడి గ్రామ పంచాయతీలో ఐఎఫ్టియు సంఘ ఆధ్వర్యంలో ప్రపంచవ్యాప్తంగా కార్మికులు పెట్టుబడుదారి విధానానికి వ్యతిరేకంగా శ్రమదోపిడికి వ్యతిరేకంగా ఎనిమిది గంటల పరిధినాల కై కార్మికుల హక్కులపై పోరటాలు నిర్వహించాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్ పిలుపునివాడం జరిగింది.ప్రపంచవ్యాప్తంగా కార్మికులు తమ హక్కులను సాధించుకున్న రోజు మేడే.138 సంవత్సరాల క్రితం అమెరికా దేశంలో చికాగో నగరంలో పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా వెట్టీ చాకిరికి వ్యతిరేకంగ యాజమాన్యాల బానిసత్వానికి వ్యతిరేకంగా ఎనిమిది గంటల పని దినాల కోసం మహోత్తరా పోరాటలు నిర్వహించడం జరిగింది.ఆ పోరాటాల ఫలితంగా నేడు ప్రపంచవ్యాప్తంగా కార్మికులు ఎనిమిది గంటల పని దినాన్ని కొనసాగిస్తున్నారని పరిస్థితి ఉంది కానీ దేశంలో అధికారంలో ఉన్నటువంటి నరేంద్ర మోడీ ప్రభుత్వం మొత్తం 44 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులుగా తీసుకొచ్చి కార్మికులను బానిసత్వంలోకి తీసుకొస్తున్నారని పరిస్థితి ఉన్నదని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్ అన్నారు.ములకలపల్లి మండలంలో ముఖామామిడి గ్రామంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో జెండాను ఐఎఫ్టియు సంఘం అధ్యక్షులు బత్తుల ఆంజనేయులు ఎగరవేయడం జరిగింది.అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా కార్యదర్శి కల్లూరు కిషోర్ పాల్గొని సభను ఉద్దేశించి మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం కొచ్చినంగా ఆదానే అంబానీలకు అనుకూలంగా తమ విధానాలని ప్రవేశ పెడుతున్నారని కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని ఎనిమిది గంటల పనీ దినాన్ని రద్దుచేసి 12 గంటల పని విధానాన్ని అమలు చేసే పరిస్థితి కేంద్రంలో కొనసాగుతున్నదని,దీనికి వ్యతిరేకంగా కార్మికులు ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని వారు అన్నారు.కానీ అసంఘటిత



రంగంలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు వేతనాలు పెంచడంలో పాలకవర్గాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని వారన్నారు చికాగో అమరవీరుల సాక్షిగా ఎనిమిది గంటల పనిదానం కోసం కార్మికుల హక్కుల కోసం దేశంలో ప్రపంచంలో కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని వారు కార్మిక వర్గానికి పిలుపులో జరిగింది మేడే 138వ సంవత్సరం అవుతున్న సందర్భంగా కార్మికులు రాబోయే ఎన్నికల్లో హిందూ పాసిజానికి వ్యతిరేకంగా బిజెపికి వ్యతిరే కంగా తన ఓటు హక్కును ఉపయోగించకొవలని కార్మిక హక్కుల కోసం ఉద్యమించాలని కార్మిక వర్గానికి పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద ములకలపల్లి అనుపరెడ్డిపల్లి సంయుక్త మండల కార్యదర్శి కోర్స రామకృష్ణ మండల కమిటీ సభ్యులు శాస్త్రబోయిన వెంకటేశ్వర్లు బత్తుల ఆంజనేయులు యకన్నా కొండలరావు ఎస్ కే ఇబ్రహీం ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ కార్మికులారా ఏకమవుదాం, మతోన్మాద బిజెపి ని ఓడిద్దాం

**-టిఏజిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య**

**ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:**

దేశంలోని ప్రజలు కార్మిక కర్షకులు అంతా ఏకమై గత పది సంవత్సరాల నుంచి దేశంలో అధికారంలో ఉన్న మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని, ఈనెల 13వ తారీకున జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించి కార్పొరేట్ శక్తులకు బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని టీఏజీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య, సిఐటియు జిల్లా కోశాధికారి జి.పద్మ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యలమంచి వంశీకృష్ణ ప్రజలకు పిలుపునిచ్చారు. మే డే సందర్భంగా బుధవారం ములకపాడు సెంటర్లో 138 వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికులకు, అంగన్వాడీ యూనియన్ సంఘాలకు, అన్ని రంగాలకు చెందిన కార్మిక సోదర, సోదరీమణులకు కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. 1986 మే 1 వ తేదీన అమెరికా చికాగో నగరంలో హే మార్కెట్లో 8 గంటల పని దినం కోరుతూ లక్షలాదిమంది కార్మికుల ప్రదర్శన పై ఆనాటి పాలకవర్గం ఆదేశాలతో పోలీసులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో అనేక మంది కార్మికులు ప్రాణాలు కోల్పోవడంతో ఈ సంఘటనకు నిదర్శనంగా మే ఒకటవ తేదీన కార్మికుల దినోత్సవం గా జరుపుకుంటున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర




మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక కార్మికుల హక్కులను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లు తీసుకురావడానికి వ్యతిరేకిస్తూ కార్మికులంతా పెద్ద ఎత్తున ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మర్మం చంద్రయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు యలమంచి శ్రీనుబాబు, రైతు సంఘం మండల అధ్యక్షులు బొల్లి సత్యనారాయణ, సిఐటియు మండల నాయకులు కమలాదేవి, నరేష్ ,ప్రకాష్, మీనాక్షి, రమణ ,సి హెచ్ రాంబాబు, మహమ్మద్ బేగ్, సోషల్ మీడియా మండల కన్వీనర్ సాంబశివరావు, బైరెడ్డి సతీష్, సరియం ప్రసాద్, మడకం మహేంద్ర నాథ్, వీర్రాజు, కల్లూరి వెంకటేశ్వర్లు, గుడ్ల రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొండ్రం ప్రసాదును పరామర్శించిన ఎమ్మెల్యే జారే



**ప్రజా గొంతుక మే 1 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి**

ములకలపల్లి మండలం మూకమామిడి గ్రామ పంచాయితీ మొగరాలగుప్ప గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కోండ్రు ప్రసాద్ అనారోగ్యంతో ఇటీవలే హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లొ యూరిన్ బ్లాడర్ ఇన్ఫెక్షన్ తో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సహకారంతో సర్జరీ చేపించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ప్రసాద్ ను ములకలపల్లి పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కొండ్రు ప్రసాద్ గృహానికి వెళ్లి వారిని పరామర్శించి ఆపరేషన్ జరిగిన విషయాలను అడిగి తెలుసుకున్నారు.అలాగే ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని గూర్చి వివరణ అడిగి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం ప్రసాద్ వాళ్ళ చిన్న బాబు అయిన దీక్షిత్ దొర పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతుల మీదుగా కేక్ కట్ చేసి వారి పిల్లలతో సరదాగా గడపడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక ముఖమామిడి ఎంపీటీసీ తాటి తులసి కారం సుధీర్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన గాజులరామారం డివిజన్ బీఆర్ఎస్ కార్యకర్తలు



**ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం

గాజులరామార%శీ% డివిజన్ బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి అధ్యక్షతన ఉషోదయ కాలనీ కమిటీ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నుండి బిజెపిలో చేరిక సందర్భంగా ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ సమక్షంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపిలో చేరారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ రావుల శేషగిరి రావు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ లో బిజెపి అభ్యర్థికి అత్యధిక మెజార్టీ తీసుకువస్తామని రాబోయే కార్పొరేటర్ ఎన్నికల్లో 8 సీట్లు బిజెపి గెలుస్తుందని 2029లో కుత్బుల్లాపూర్ లో బిజెపి జెండా ఎగరవేస్తామని రావుల శేషగిరి రావు ధీమా వ్యక్తం చెసారు.

ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ మాట్లాడుతూ దేశంలో మోడీ నాయకత్వాన్ని బలపరచాలని వచ్చేది మూడోసారి మోడీ ప్రభుత్వమే అని తప్పకుండా అందరూ కమలం గుర్తుకు ఓటు వేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## ఘనంగా మే డే ఉత్సవాలు ....



**మనోహరాబాద్ 01మే(ప్రజా గొంతుక)**

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం దండుపల్లి గ్రామంలోని ఐటిఎల్ పరిశ్రమ వద్ద ఐఎన్టియుసి జెండాను మాజీ రాష్ట్ర సర్పంచ్ల పోరం కన్వీనర్ చిట్కుల మహిపాల్ రెడ్డి,కార్మికులతో కలసి ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ కార్మిక,కర్షక,శ్రామిక లోకానికి కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.దేశములో సంపదను సృష్టించేది,ఆర్థిక పురోగతిని నిర్దేశ్శించేది శ్రామిక వర్గమేనని అన్నారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పెట్టుబడి విధానాలను ప్రోత్సహిస్తూ,ప్రయివేటీకరణకు తెర తీస్తోందని,కార్మికులకు ఉద్యోగ భద్రత కరువైందన్నారు.ఐఎన్టియుసి పార్టీ పేదల ప్రక్షాళన నిలబడి పోరాటాలు నిర్వహిస్తుందని బడుగు బలహీనత వర్గాల ప్రజలకు అండగా నిలిచి వారి సమస్యల పరిష్కార సాధన కోసం కృషి చేస్తుందని చెప్పారు.అనంతరం జాతీయ రహదారిపై గల టోల్ ప్లాజా వద్ద కూడా ఐఎన్టియుసి జెండాను ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు కార్మిక సంఘం నాయకులు,కార్మికులు పాల్గొన్నారు.

## రోడ్ షో లో పాల్గొన్న డాక్టర్ రవికుమార్ నాయక్

**ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకీర్**

**నాగార్జునసాగర్ నియోజకవర్గం**





భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఉన్న నగరికల్ నియోజకవర్గం కట్టంగూరు మండలంలో రోడ్ షోలో పాల్గొన్న పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ బురీర నరసయ్య గౌడ్ గెలుపు కోసం రోడ్ షోలో పాల్గొన్న నకిరేకల్ ప్రబారి మరియు బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రవికుమార్ నాయక్ ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ పబ్బు వెంకటేశ్వర్లు. మైలా నరసింహ. వెంకన్న భాస్కర్. మొగులయ్య.తదితరులు పాల్గొన్నారు

## హరీష్ రావు రోడ్ షోను విజయవంతం చేయండి గోపాల్ రెడ్డి...



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు ..

నల్లగొండ పట్టణంలో ఈ నెల మూడున నిర్వహించే మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు రోడ్ షోను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి కోరారు బుధవారం విలేకరులతో మాట్లాడారు బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కోరుతూ నిర్వహించే రోడ్ షోకు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని అన్నారు కృష్ణారెడ్డి గెలుపు ఖాయమని దీమా వ్యక్తం చేశారు.

## సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్/బోనకల్ ప్రతినిధి మంద అశోక్

మండలం కేంద్రంలోని సిఐటియు ఆఫీస్ వద్ద మేడే వేడుకలను సిఐటియు మరియు భవన నిర్మాణ రంగం ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని నిర్వహించారు. సిఐటియు బోనకల్ మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు సిఐటియు జెండాని ఎగరవేశారు. బోనకల్ మండలం భవన నిర్మాణ రంగం అధ్యక్షులు ఎస్.కె ఖాదర్ బాబా (బుజ్జి మేస్త్రి) మేడే జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరావు, బోనకల్ మండలం కార్యదర్శి దొండపాటి నాగేశ్వరావు, మండల కమిటీ సభ్యులు పిల్లలమర్రి అప్పారావు, పార్టీ నాయకులు బిళ్ళ విశ్వనాథం, అప్పాచారి, నిర్మాణ రంగం నాయకులు వరికూటి వెంకటి మరియు నిర్మాణరంగం కార్మికులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు కడప కడపకు ప్రచారం



ప్రజా గొంతుక / మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ

మర్రిగూడ మండలం మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, మర్రిగూడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ ఆదేశాల అనుసారంగా మర్రిగూడ గ్రామంలో కడప కడప కు ప్రచారం నిర్వహించడం జరిగింది. ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి హస్తం గుర్తు పైన మీ అమూల్యమైన ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు ఓటర్లకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వెంకట బాలయ్య, మాజీ సర్పంచి మాస నీలిమ చంద్రశేఖర్, పొనుగుంటి శేఖర్, పంతంగి సుధాకర్, వెంకటంపేట చంద్రయ్య, పగడాల పెద్ద అంజయ్య, ఎడ్ల ముత్తయ్య, సిలువేరు చంద్రయ్య, సిలువూరు వెంకటయ్య, పానగంటి అంజయ్య, ఎండి బాబా, ఒంపు యాదయ్య, ఆలేటి జంగయ్య, పగడాల యాదయ్య, ముక్కు రోజు లక్ష్మయ్య, వంపు శరన్, గ్యార యాదయ్య, పిడిఏం వెంకటేష్, పల్లె మల్లేష్, గొట్టిముక్కుల దేవేందర్, కాంగ్రెస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాధవరెడ్డి ఆశయలను కొనసాగించాలి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

మాధవరెడ్డి ఆశయ సాదనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నేతాజీ యువజన సంఘం అద్యక్షులు దేఫశ్యాంసుందర్ ముదిరాజ్ కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి గా ఉమ్మడి నల్లగొండ జిల్లాను అభివృద్ధి చేసిన ఘనత మాధవరెడ్డికి దక్కిందని అన్నారు. ఎలిమినేటి మాధవ రెడ్డి జయంతి సందర్భంగా చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ గ్రామంలో మాధవరెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన యువజన సంఘం అద్యక్షులు దేపశ్యాం సుందర్ ముదిరాజ్. ఆయన మాట్లాడుతూ మాధవరెడ్డి ఆశయాలనుకొనసాగిస్తానని, వాటికోసం కృషి చేస్తానని అన్నారు. మాధవరెడ్డి చేసిన సేవల చాల గొప్పవని అన్నారు. దేపనాగేశ్, సినియర్ నాయకులు బుర్ర అయోద్యగౌడ్, ముత్యాలుగౌడ్, సందగల్ల శేఖర్ గౌడ్, పబ్బు శ్రీనివాస్ గౌడ్, ఎండిసాదిక్, బిక్షపతి, రాంబాబు, విజయ్, సాయినేత, లింగస్వామి, మల్లేశ్, శివక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మేడే గండీడ్ లో ఘనంగా నిర్వహించారు

ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ మే 1

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో మేడే ప్రపంచ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని జండా ఆవిష్కరణ చేశారు. కార్మికులు పరిశుద్ధ కార్మికులు భవన నిర్మాణ కార్మికులు వివిధ రంగాల్లో పనిచేసే కార్మికులు పాల్గొని మేడే అంటే ప్రపంచంలోని అన్ని దేశాలు కార్మిక హక్కు భారతదేశంలో మొదటి కార్మికుల ఉద్యమం నడిపించింది మహాత్మ జ్యోతిరావు పూలే సత్యశోధకు సమాజంలో సభ్యుడు నారాయణ మేఘజి లోకడ మరియు జ్యోతిరావు పూలె 1980 లోనే కార్మికుల కర్షకుల సిద్ధి గతులను తెలిపే దానికి దీనబంధువు అని తొలి కార్మిక కర్ష క పత్రికను ప్రారంభించారు 1984 లో పెద్ద కార్మిక సభను నిర్ణయించి కార్మిక సమస్యలు గురించ పని గంటలు తగ్గింపు మధ్యాహ్నం భోజనం

విరామంతో సెలవు డిమాండ్లు యజమాని ముందు ఉంచారు 1990 లో నియమించిన ఫ్యాక్టరీ కమిషన్ లో ఉన్నారు 1990లో నాటికి అయిన తలపెట్టిన డిమాండ్ వారం తో పాటు సెలవు దినం సాధించుకున్నారు. ఈ కార్యక్రమంలో. సిఐటియు నాయకులు. వి. భీమయ్య, ఎంపిటిసి బాలయ్య, కే మహేందర్, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గుండాల చెన్నయ్య, ప్రజాసంఘాల నాయకుడు వివేకానంద, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి జనార్దన్ గౌడ్, కోశాధికారి బాల గోవిందు, ప్రధాన కార్యదర్శి పకీరయ్య, నరేష్ కిష్టప్ప, కార్మిక మహిళలు చెన్నమ్మ, బిజెపి మండల నాయకులు, మహిపాల్, భగవంతు గౌడ్, భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు, పి బాబు, అశోక్, కృష్ణయ్య గౌడ్,



అంజి, చెన్నప్ప, సునీల్, చెక్క నర్సింలు, మల్లయ్య, మల్కయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.ఎస్.ఎస్ విద్యార్థుల సేవ అమోఘం

మనోహరాబాద్ 01మే(ప్రజా గొంతుక)

సి.ఎం.ఆర్.ఐ.టి కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థుల సేవలు అమోఘమని మాజీ ఉప సర్పంచ్ రేణుకుమార్ అన్నారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం గౌతోజిగూడ గ్రామంలో ఏప్రిల్ 26 నుండి కళాశాల విద్యార్థులు గ్రామానికి వచ్చి, గ్రామ ప్రజలకు పలు విషయాల్లో అవగాహన కల్పించడమే కాకుండా గ్రామానికి సేవ చేసారు. చివరి రోజున భాగంగా బుధవారం స్పెషల్ క్యాంప్ స్మారక వేడుక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో బాగంగా సి.ఎం.ఆర్.ఐ.టి కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు గ్రామ ప్రజలకు చెత్తబుట్టలు, అంగన్‌వాడీ కేంద్రానికి ఫ్యాన్లను అందజేశారు. అనంతరం కళాశాల విద్యార్థులను సన్మానించారు. వారు చేసిన సేవలకు గ్రామ ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమానికి సి.ఎం.ఆర్.ఐ.టి ప్రిన్సిపల్ డాక్టర్. బి.సత్యనారాయణ, డైరెక్టర్ డాక్టర్ ఎమ్.జంగారెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్స్ నిఖిల, సతీష్, గ్రామస్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పారదర్శకంగా లోక్ సభ ఎన్నికల నిర్వహణకు చర్యలు:: రాష్ట ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్.

**పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్.**

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు మే 1 : లోక్ సభ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు.

బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి బ్యాలెట్ పేపర్ ముద్రణ, హెూం ఓటింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి, ఐ టి డి ఏ పి.ఓ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అదనపు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని పి. శ్రీజలతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, పార్లమెంట్ స్థానానికి పోటిలో ఉన్న అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన అదనపు బ్యాలెట్ యూనిట్లు ర్యాండమై జేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఈవిఎం యంత్రాలపై బ్యాలెట్ పత్రాల కమీషనింగ్ కు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

పారదర్శకంగా హెూం ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేసేందుకు అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైన బృందాలను ఏర్పాటు చేయాలని, మే 3 నుంచి మే 6 వరకు మొదటి విడత, రెండవ దశ హెూం ఓటింగ్ పూర్తి చేయాలని, హెూం ఓటింగ్ షెడ్యూల్ సమాచారం ముందస్తుగా సంబంధిత ఓటర్లకు అందించాలని, ఇంటి వద్ద ఓటు వేసే సమయంలో ఓటు గోప్యత కాపాడేలా చూడాలని, మొత్తం ప్రక్రియ వీడియోగ్రఫీ చేయాలని అన్నారు.

ప్రతి పార్లమెంట్ పరిధిలో తుది ఓటర్ జాబితా రూపొందించా మని, ప్రతి ఓటర్ కు ఓటర్ సమాచార స్లిప్పు పంపిణీ అందేలా చర్యలు తీసుకోవా లని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటరు తుది జాబితా రూపొందించి గుర్తింపు పొందిన పార్టీ అభ్యర్థులకు అందజేశామని, ఓటర్ సమాచార స్లిప్పులను ప్రతి ఓటర్ కు అందేలా బూత్ స్థాయి అధికారులతో పంపిణీచేస్తున్నామని, హెూమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే వారి వివరాలు ఓటర్ జాబితాలో స్పష్టంగా మార్క్ చేశామని అన్నారు.

ములుగు జిల్లాలో పెండింగ్ లో ఉన్న . 2353 ఓటరు గుర్తింపు కార్డులు మరో .3 రోజుల్లో వస్తాయని, వాటిని త్వరితగ తిన పంపిణీ చేస్తామని అన్నారు. మహబూబాబాద్



పార్లమెంట్ పరిధిలో 23 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, మొత్తం 2 బ్యాలెట్ యూనిట్లు అవసరం అవుతాయని, 200 బ్యాలెట్ యూనిట్లు కొత్తగా వచ్చాయని, ఫస్ట్ లెవల్ చెకింగ్ పూర్తి చేసి ర్యాండమైజేషన్ ప్రక్రియ 2 రోజుల్లో పూర్తి చేస్తామని అన్నారు.

ఎన్నికలలో ప్రలోభాలు జరగకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశామని, స్టాటిక్ సర్వే లెన్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్, అకౌంటింగ్, వీడియో సర్వేలెన్స్, వీడీయోవ్యూయింగ్ బృందాలు పకడ్బందీగా విధు లు నిర్వహిస్తున్నాయని, 1950 టోల్ ఫ్రీ నెంబర్, సి విజల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదు లను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని అన్నారు.

అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఇప్పటివరకు నిర్వహించిన తనిఖీలలో 36 లక్షల పైగా నిధులను జప్తు చేశామని, ఎన్నికల అభ్యర్థుల ప్రచార ఖర్చుల వివరాలు పకడ్బందీగా నమోదు చేస్తున్నామని అన్నారు. అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో అవసరమైన మేర మైక్రో అబ్జర్వర్లు అందుబా టులో ఉన్నారని అన్నారు.

గతం కంటే పోలింగ్ శాతం పెరిగేలా ఓటర్ అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేస్తున్నామని, ఓటింగ్ లో ప్రతి వర్గానికి చెందిన ప్రజలు పాల్గొనే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, విద్యాసంస్థలు, వివిధ సంఘా లతో ఓటింగ్ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పి స్తున్నామని అన్నారు.

ఈ సమావేశంలో ఆర్ డి ఓ కే. సత్య పాల్ రెడ్డి, డి ఈ ఓ పాణిని, కలెక్టరేట్ బి సి వెల్ఫేర్ అధికారి రవీందర్ రెడ్డి, తహశీల్దార్లు విజయ భాస్కర్, జగదీశ్వర్, ఎలక్షన్ సెల్ డి టి లు, తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్**

ప్రజాగొంతుక,చౌడాపూర్:

చౌడాపూర్ గ్రామం లో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి,చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ఆదేశాలతో చౌడాపూర్ గ్రామంలో బుధవారం రోజున కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి నీ హస్తము (చేతి) గుర్తుకు ఓటు వేసి రంజిత్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలి అని ప్రజలను కోరడం జరిగింది. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడం ఆవశ్యకమని, బిజెపి లాంటి పార్టీ మళ్లీ ఒకసారి గెలిస్తే రిజర్వేషన్లను తీసివేస్తుందని భవిష్యత్తులో బడుగు బలహీన వర్గాల బతుకు అంధకారం అవుతుందని తెలిపారు. బీజేపీ రాజ్యాంగాన్ని మార్చాలనే ఆలోచనలో ఉందని అది గ్రహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అశోక్ కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షులు యాదయ్యా, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం, గ్రామ ఉపాధ్యక్షులు ఎర్కలి యాదయ్యా, తొంబ చిన్నయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ సీనియర్ నాయకులు



పాల్గొన్నారు.

## దోపిడీ అంతంకావాలంటే
# వ్యవస్థ మారడం తప్ప వేరే మార్గం లేదు,

**మేడే సందర్భంగా జెండా ఆవిష్కరించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణా భివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క**

**ములుగు మే 1 :**

జిల్లా కేంద్రములో ఏఐటీయూసీ, గ్రామపంచాయతీ కార్మికులు మేడే సందర్భంగా ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క.

ఈ సందర్భంగా మాట్లాడుతూ

శ్రమ లేకుండా మానవుడు లేడు. శ్రమ లేకుండా సంపద లేదు. శ్రమ లేకుండా మానవ జీవితమే లేదని అన్నారు. శ్రమైక జీవనసౌందర్యానికి సమానమన్నది లేనేలేదని, ఒక మనిషి శ్రమని మరో మనిషి దోచుకోవడం ప్రారంభమైన తర్వాత శ్రమతో సృష్టించబడిన సంపద పరాయికరణ చెంది ఎటువంటి శ్రమ చేయని కొద్ది మంది చేతుల్లో సంపద పోగుపడటం మొదలైందని శ్రమ పరాయీకరణతో క్రమంగా మనిషి పరాయీకరణ చెందాడని అన్నారు.

దోపిడీ అంతంకావాలంటే వ్యవస్థ మారడం తప్ప వేరే మార్గం లేదు. దోపిడీ రహిత సమాజం కోసం ఎర్ర జెండాను ఎత్తిని అమరవీరులకు జోహార్లు అర్పించారు. మేడే కేవలం ఎనిమిది గంటల పనిదినం కోసమే కాదు. శ్రామికుల శ్రమ దోపిడీని అంతం చేయాలని, కార్మిక వర్గ రాజ్యం స్థాపించడం తప్ప చాలనే వారందరికీ స్ఫూర్తిని ఇచ్చేది మేడే అని,అందుకే




ప్రపంచ కార్మికులారా ఐక్యం కండి. పోరాడితే పోయేదేమీ లేదు, బానిస సంకెళ్ళు తెంచి ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ లో చేరిన బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు



**-బందు వెంకన్న,హనుమాచారి**

**పెద్దవంగర మే 01(ప్రజా గొంతుక )**

తొర్రురు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్దవంగర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో పెద్దవంగర మండలం గంట్లకుంట గ్రామానికి చెందిన బందు వెంకన్న బీఆర్ఎస్ పార్టీ మండలఉపాధ్యక్షుడు,మరియు దుర్సోజు హనుమాచారి బీఆర్ఎస్ పార్టీకి రాజినామా చేసి పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ విజయ్ పాల్ రెడ్డి,జిల్లా కార్యదర్శి ముత్యాల పూర్ణచందర్ మండల ఉపాధ్యక్షుడు మురళి గౌడ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు, చెరుకు సత్యం,భానోత్ వెంకన్న, ఎండీ ముక్తార్ పాషా,ముత్తినేని సోమన్న,ఈరెంటి శ్రీనివాస్, కొండ్రాతి కొమరమల్లు మరియు నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల సాధనకై ఉద్యమిద్దాం

-భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు కందుల మధు

-ఎర్రబెల్లిగూడెంలో ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం

**తొర్రూరు మే 01 (ప్రజా గొంతుక )**

మే డే ఉద్యమ స్ఫూర్తితో అసంఘటిత కార్మికుల హక్కులను సాధించుకోవడానికి సంఘటితంగా ఉద్యమించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం ఎర్రబెల్లిగూడెం గ్రామ అధ్యక్షులు కందుల మధు యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం ప్రపంచ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా నెల్లికుదురు మండలం ఎర్రబెల్లి గూడెం గ్రామంలో కార్మిక లోకానికి చిహ్నం ఎర్రజెండాను కందుల మధు ఆవిష్కరించారు.ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ ఎంపీటీసీ బత్తిని అనిల్,గ్రామ మాజీ సర్పంచ్ బొమ్మెర అశోక్ లు హాజరై మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులందరూ ఐక్యంగా తమ హక్కులను సాధించుకోవాలని అన్నారు. అనంతరం కందుల మధు మాట్లాడుతూ ఆనాడు కార్మికుల శ్రమను దోచుకునే కార్పొరేట్లపై చికాగో నగరంలో మొదలైన ఉద్యమం లో అమరులైన చికాగో అమరవీరుల స్ఫూర్తితో అసంఘటిత కార్మికులంతా తమ హక్కులను సాధించుకోవాలంటే అది పోరాటాలతోనే సాధ్యపడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ సంఘటితంగా ఉద్యమించి తమ హక్కులను కాలరాసే ప్రభుత్వాలపై తిరుగుబాటు చేయడానికి వెనుకాడ వద్దని ధైర్యంగా




ముందుకు రావాలని పోరాడిచే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అన్న మన పెద్దల మాటలు నిజం చేసేలా ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం కార్మికులు భావన ఋషి,సోమయ్య, అశోక్,సత్యనారాయణ, వెంకన్న,శోభన్ బాబు,గ్రామ నాయకులు భూముల శ్రీనివాస్,బొమ్మగాని వెంకన్న, మంద శ్రీనివాస్,తదితర నాయకులు భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## బీజేపీ ఇంటింటి ప్రచారం




**ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్**

ఇంటింటి ప్రచారంలో బాగంగా చౌటుప్పల్ మండలం కోయలగూడెం గ్రామంలో 62,63 బూతులలో ప్రచారం నిర్వహించడం జరిగింది.బీజేపీ పూవు గుర్తుకు ఓటు వేసి ఎంపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ఆదికార ప్రతినిధి కైరంకొండఅశోక్,బూత్ అద్యక్షులు నామిని నరేశ్,జెల్ల విజయ్ కుమార్,బూత్ కార్యదర్శికైరంకొండపాండు,గంజిశేఖర్,వనంసురేందర్,ఇప్పతుకారం,సంగంకుమార్,పొట్టబ తిని అమర్నాద్, క్రిష్ణ, రాజేశ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు




**ప్రజా గొంతుక ప్రతినిధి/ డిండి:**

కార్మికుల దినోత్సవ సందర్భంగా డిండి మండల కేంద్రంలో శ్రీ హనుమాన్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు,ఈ వేడుకలో హనుమాన్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు భూషిపాక సాయిలు జెండా ఎగరవేయడం జరిగింది, అదేవిధంగా ప్రతి సంవత్సరం మే డే వేడుకలను ఘనంగా జరుపుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు భూషి పాక సాయిలు, ప్రధాన కార్యదర్శి అవుట చెన్నయ్య, ఆవుల మల్లయ్య, వాళ్ళల తిరుపతయ్య ,నిరంజన్, రేనయ్య, బీరయ్య శ్రీనివాసులు, మేకల రేనయ్య, ఆనంద్ ,రమేష్ చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మోదీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలి...



**138వ,మేడే వేడుకల్లో సీపీఐ నేతలు.**

**ప్రజా గొంతుక ప్రతినిధి/ డిండి:**

మోదీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ అన్నారు.బుధవారం డిండి మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో మేడే జండాను ఆయన ఎగరవేశారు.అనంతరం

మాట్లాడుతూ 1886 అమెరికా దేశంలోని చికాగో నగరంలో కార్మికుల రక్తంతో తడిసిన ఎర్రజెండా ఎనిమిది గంటల పని దినాలపై సాగిన సమరమే మేడే అని అన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలో ఉన్నటువంటి మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలని, కార్మికుల హక్కుల కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని అన్నారు.కార్మికులు సంఘటిత ఉద్యమాల ద్వారా తమ హక్కులను సాధించుకోవాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని అన్నారు.కార్మిక చట్టాలను నీరుగారుస్తున్న మోదీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తూ%శీ% బుచ్చిరెడ్డి,జిల్లా రైతు సంఘం అధ్యక్షులు ఎండీ.మైనొద్దీన్, సిపిఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి,సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్,మండల కార్యవర్గ సభ్యులు హనుమండ్ల కేశవులు,ఎలమినేటి హుసేన్,గ్రామశాఖ కార్యదర్శులు లక్ష్మారెడ్డి, వంకేశ్వరం చక్రి, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్ ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్,నాయకులు సాగర్,నూతనగంటి హనుమంతు దొడ్డి ఇద్దయ్య, సైదులు,ఇద్దయ్య, పీటర్, లవన్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి విద్యార్థులకు
## శుభాకాంక్షలు తెలిపిన వేముల భారతి

**ప్రజా గొంతుక మే 1 అశ్వరావుపేట**

**నియోజకవర్గం ప్రతినిధి**




పదవ తరగతి ఫలితాల్లో విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసిన అశ్వరావుపేట పట్టణ ఎంపీటీసీ తెలంగాణ దిశా కన్వీనర్ వేముల భారతి.ఇటీవల విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలు ఆశాజనకంగా ఉన్నాయి రాష్ట్రవ్యాప్తంగా మంచి ఫలితాలు సాధించారని మన జిల్లా పరంగా చూసుకుంటే అత్యధికంగా నూరుకి నూరు శాతం విజయం సాధించడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ వేముల భారతి అన్నారు.విద్యార్థినీ విద్యార్థులు వారి ప్రతిభను కనపరచడంలో కీలకపాత్ర పోషించినటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ముఖ్యంగా అశ్వరావుపేట గురుకుల విద్యాలయాలు ఆశించిన దానికంటే ఎక్కువగా విజయం సాధించడం పిల్లల పట్ల క్రమశిక్షణను వహించి వారి బంగారు భవిష్యత్తుకు పాటలు వేయడం అభినందనీయమని ఆమె తెలియజేశారు.రానున్న రోజుల్లో పిల్లల జీవితాల్లో సంచలనాత్మక విజయాలు చేకూరాలని ఆమె ఆకాంక్షించారు.

## యువకుడిని పరామర్శించిన
## ఏ కే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్



**ప్రజా గొంతుక ప్రతినిధి/ షేక్ షాకీర్ /నల్లగొండ జిల్లా/నాగార్జునసాగర్ నియోజకవర్గం**

నల్లగొండ జిల్లా అనుముల మండలం హాలియాలో తిరుమలగిరి సాగర్ మండలం చిల్కాపురం గ్రామానికి చెందిన చెట్టుపాకు భాను కి యాక్సిడెంట్ అయ్యి హైద్రాబాద్ లోని కామినేని హాస్పిటల్ చికిత్సపొందుతూన్నాడు అట్టి విషయం తెలుసుకొని హైద్రాబాద్ కామినేని హాస్పిటల్ కి వెళ్ళి పరామర్శించి మనో ధైర్యాన్ని ఇచ్చిన ఏ కేఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ వారితో పాటు కానిస్టేబుల్ చెట్టుపాకు సైదులు, మన్నెం కోటి, మోహన్ చారి, రవి తదిరులు ఉన్నారు.



## దోపిడీ అంతంకావాలంటే వ్యవస్థ మారడం తప్ప వేరే మార్గం లేదు,

**మేడే సందర్భంగా జెండా ఆవిష్కరించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణా భివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క**

**ప్రజా గొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.**

ములుగు మే 1 : జిల్లా కేంద్రములో ఏఐటీయూసీ, గ్రామపంచాయతీ కార్మికులు మేడే సందర్భంగా ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క.

ఈ సందర్భంగా మాట్లాడుతూ

శ్రమ లేకుండా మానవుడు లేడు. శ్రమ లేకుండా సంపద లేదు. శ్రమ లేకుండా మానవ జీవితమే లేదని అన్నారు. శ్రమైక జీవనసౌందర్యానికి సమానమన్నది లేనేలేదని, ఒక మనిషి శ్రమని మరో మనిషి దోచుకోవడం ప్రారంభమైన తర్వాత శ్రమతో సృష్టించబడిన సంపద పరాయికరణ చెంది ఎటువంటి శ్రమ చేయని కొద్ది మంది చేతుల్లో సంపద పోగుపడటం మొదలైందని శ్రమ పరాయీకరణతో క్రమంగా మనిషి పరాయీకరణ చెందాడని అన్నారు.

దోపిడీ అంతంకావాలంటే వ్యవస్థ మారడం తప్ప వేరే మార్గం లేదు. దోపిడీ రహిత సమాజం కోసం ఎర్ర జెండాను ఎత్తిని అమరవీరులకు జోహార్లు అర్పించారు. మేడే కేవలం ఎనిమిది గంటల పనిదినం కోసమే కాదు. శ్రామికుల శ్రమ దోపిడీని అంతం చేయాలని, కార్మిక వర్గ రాజ్యం స్థాపించడం తప్ప చాలనే వారందరికీ స్ఫూర్తిని ఇచ్చేది మేడే అని,అందుకే ప్రపంచ కార్మికులారా ఐక్యం కండి. పోరాడితే పోయేదేమీ లేదు, బానిస సంకెళ్ళు తెంచి ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.




ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు



# ఉపాధి హామీ కూలీలతో సమావేశమైన మంత్రి వర్యులు సీతక్క

**మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి, పోరిక బలరాం నాయక్ ని భారీ మెజార్టీ తో గెలిపించాలి.**

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు మే 1 : ములుగు మండలంలోని ఇంచర్ల, జంగాలపల్లి ,జగ్గన్నపేట,మల్లంపల్లి,మహమ్మద్ గౌస్ పల్లి గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల దగ్గర ఎన్నికల ప్రచారం నిర్వ హించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క.

ఈ సందర్భంగా మాట్లాడుతూ

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడే ఉపాధి హామీ పథకం తీసుఖచ్చి పేదలకు పని కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని కేంద్రములో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధి హామీ కూలీలకు రోజుకు 400 రూపాయలు ఇస్తామని కేంద్రంలో అధికా రంలోకి రాలేమని తెలిసిన బీజేపీ, ప్రతిపక్ష నాయకులపై కేసులు పెడుతూ జైల్లో పెడుతోందన్నారు. ప్రస్తుత పరిస్థితులలో దేశంలో ఇందిరమ్మ రాజ్యం రావాలనీ,

కాంగ్రెస్ పార్టీ కులాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. జీఎస్టీ తీసుకువచ్చి రూ.54 లక్షల కోట్లను పేదల నుంచి వసూలు చేశారని ఆరోపించారు. ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఎన్ని ఇచ్చారో చెప్పాలన్నారు. ప్రధాని మోదీ ఇచ్చిన హామీలు పదేళ్లలో కూడా నెరవేరలేదన్నారు. జన్ ధన్ ఖాతాలో 15 లక్షలు వేశారా ఒక్క సారి ప్రజలు ఆలోచన చెయ్యాలి రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చెయ్యడమే మన లక్ష్యమని కాంగ్రెస్ నేతలకు సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లకు ఓటు అడిగే హక్కు లేదన్నారు.



అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 6 గ్యారంటీలు అమలు చేశామన్నారు. బీఆర్ఎస్ 10 ఏండ్ల పాలనలో రాష్ట్రాన్ని లూటీ చేశారని విమర్శించారు. రైతును రాజును చేయడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలతో పాటు 10 లక్షల జీవిత భీమా ఇస్తామ న్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**గ్రామపంచాయతీ కార్మికులను సన్మానించిన గ్రామస్థులు బిఆర్ఎస్ నాయకులు మఠం రాజశేఖర్**

ప్రజాగొంతుక,చౌడాపూర్:

మండల పరిధిలోని మంది పల్ గ్రామంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులకు యువజన సంఘాల నాయకులు మరియు గ్రామం తరపున కార్మికులను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు మఠం రాజశేఖర్.ఈ సందర్భంగా మఠం రాజశేఖర్ మాట్లాడుతూ కార్మిక సోదరుల అలుపెరగని శ్రమ వెలకట్టలేనిది.వారు చిందించే చెమటతోనే ఈ ప్రపంచం అంచెలంచెలుగా పైకి ఎదుగుతోంది.నిరంతరం సమాజహితమే పరమావధిగా కష్టించే కార్మిక సోదరులందరికీ మే డే శుభాకాంక్షలు అని మాట్లాడం జరిగింది.ఈ కార్యక్రమం లో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి భజన పోటీలు

**బీజేపీ ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కిసాన్ మోర్చా అధ్యక్షులు మాసయ్య**

ప్రజాగొంతుక,చౌడాపూర్:



చౌడాపూర్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు మాసయ్య ఓ ప్రకటనలో మాట్లాడుతూ మండల పరిధి లోని మరికల్,కిష్టంపల్లి అనుబంధ శ్రీ కోట చింతల బసవేశ్వర ఆలయ ప్రాంగణంలో తేది:02-05-2024(గురువారం) సాయంత్రం 6:00 గంటలకు చౌడాపూర్ మండల్ లెవెల్ భజన పోటీలు చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యం లో నిర్వహించి,బహుమతులు అందజేయడం జరుగుతుంది అని అన్నారు.భక్తులకు అన్నప్రసాద%శీ% ఏర్పాటు చేయడం జరుగుతుంది.కనుక భక్తులు, చౌడాపూర్ మండల నాయకులు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాట్లాడడం జరిగింది.

## ఏఐటియుసి వెంకటాపురంలో ఘనంగా మేడే వేడుకలు



ప్రజా గొంతుకు ప్రతినిధి/వెంకటాపురం

ఏఐటీయూసీ వెంకటాపురంలో ఘనంగా మేడే వేడుకలు జరుపుకున్నారు ఏ ఐ టి యు సి 138వ మేడే దినోత్సవం వెంకటాపురం మండల కేంద్రంలో అనుబంధ సంఘాలు భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటిసియు హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు పోలం కొండలరావు మేడం పూలమాల తో సత్కరించి ఘనంగా ఆవిష్కరించారు వెంకటాపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటియుసి పతాకాన్ని జిల్లా అధ్యక్షుడు పూలే కొండలరావు ప్రధాన కార్యదర్శి బుర్రి క్రాంతికుమార్ వైస్ ప్రెసిడెంట్ సకినాలకృష్ణ ఆవిష్కరించారు ఇరువురు ఎఐటియుసి గురించి మాట్లాడుతూ 130 సంవత్సరాల క్రితం కార్మికులను మనుషులుగా కాకుండా యంత్రాలుగా భావించి నా పెట్టుబడుదారి వ్యవస్థ ఆ నాటు ప్రభుత్వాలు రోజుకు 18 గంటలు పని చేయించుకుని మనుషులు బ్రతకడానికి పనిచేయడం కాదు పనిచేయడానికి బ్రతుకుతున్నారు అన్న అర్థం వచ్చేలాగా మాట్లాడారు భవన నిర్మాణ కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడే వారని ఆ బానిస యుగానికి నాంది పలకడానికి సరిగా 138 సంవత్సరాల క్రితం అమెరికా దేశంలోని చికాగో నగరంలో పెద్ద ఎత్తున ఉద్యమించిన కార్మిక లోకం పై కాల్పులు జరిపితే అనేక మంది కార్మికులు నేలకొలరిగిన తర్వాత 18 గంటలు కాదు కార్మికులు ఎనిమిది గంటల పని చేయాలని మహాతర కార్మిక చట్టాన్ని సాధించుకుందాం అన్నారు ఈ కార్యక్రమంలో మిగతా హమాలి యూనియన్ లీడర్స్ రామారావు మల్లేష్ కృష్ణ పాండు గోపి తదితరులు పాల్గొని మాట్లాడారు

# అభివృద్ధి కోసం భాజాపా ను గెలిపించండి



**--బీజేపీ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్తా**

ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్:

భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ను గెలిపించాలని కోరుతూ వారికి మద్దతుగా జనగామ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త ఆధ్వర్యంలో జనగామ పట్టనంలోని 26,27 వార్డు లో ఇంటిట ప్రచారం నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా హరిచంద్ర గుప్త మాట్లాడుతూ మోడీ పరిపాలన 370 ఆర్టికల్ పెద్ద నోట్ల రద్దు రామ మందిరం త్రిబుల్ తలాక్ ఎయిర్పోర్ట్స్ రైల్వే ఆధునికరణ నేషనల్ హైవేస్ ఇలా ఎన్నో అభివృద్ధి పనులు దృష్టిలో పెట్టుకొని రాబోయే కాలంలో మరింత అభివృద్ధి చెందాలంటే కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మోడీ ని ప్రధానిని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాసుల సంతోష్,ఎర్రం ప్రసాద్,సంపత్, మరియు బిజెపి వార్డు సభ్యులు పాల్గొన్నారు.

**జనగామ రూరల్ పరిధిలో........**



మండలంలోని అడవికేశ్వాపూర్ గ్రామం లో బీజేపీ పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది.నరేంద్ర మోడీ సాధించిన విజయాలు దేశ ప్రగతి అభివృద్ధి పథంలో నడిపిన తీరు ను మరియు మళ్లీ గెలిస్తే ఏం చేస్తాడు అనేటువంటి అంశాలను గ్రామ ప్రజలకు అవగాహన కల్పించి మన బూర నర్సయ్య గౌడ్ ను భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరడం జరిగింది.ఇంటింటి ప్రచారం లో భాగంగా జనగామ మండల కోశాధికారి విశ్వనాదుల రాజు, సోషల్ మీడియా కన్వీనర్ ఉత్క%శీ% గణేష్ కుమార్ 183 బూత్ అద్యక్షులు యాట యాకయ్య, ఉపాధ్యక్షులు బానోత్ నర్స తదితరులు పాల్గొన్నారు.

**ఎర్రగోల్ల పహాడ్ గ్రామంలో.......**

భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ గెలుపు కొరకు బీజేపీ గ్రామ శాఖ ఆధ్యర్యంలో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది.

# బిఆర్ఎస్ నాయకులను కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి కొండా సురేఖ



**మంత్రి కొండా సురేఖ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి డా. కడియం కావ్య కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు**

వరంగల్ జిల్లా ప్రతినిధి మే 02

వరంగల్ మంత్రి కొండ సురేఖ క్యాంప్ ఆఫీస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డా. కడియం కావ్య మాట్లాడుతూ.ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం.మతతత్వ పార్టీల మాటలు నమ్మద్దు, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలి.నరేంద్ర మోడి భక్షకుడు.బిజెపి పదేళ్ల పాలనలో ఏ ఒక్క వర్గానికి న్యాయం జరగలేదు.

బీజేపీ రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు కుట్రలు చేస్తోంది. మన రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.అదానీ, అంబానీలకు అండగా మోదీ నిలుస్తున్నారు.వారి ప్రయోజనాల కోసమే ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తున్నారు.బీజేపీ ప్రభుత్వ హయాంలో దేశంలో కుల మతాల మధ్య విద్వేషాలు పెరిగాయే తప్ప అభివృద్ధి జరగలేదు.దేశ సమైక్యతను విచ్చిన్నం చేసే శక్తులకు తగిన గుణపాఠం చెప్పాలి..రాహుల్ గాంధీ ప్రదాని ఐతే దేశ ప్రజలకు మంచి రోజులు వస్తాయి.అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ మేనిఫెస్టోను రూపోందించింది.దేశవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, కుల గణన నిర్వహణ ఎస్?సీ, ఎస్?టీ, ఓబీసీలకు 50శాతం ఇస్తున్న రిజర్వేషన్? పరిమితి? పెంచుకుందాం.మీ ఆడబిడ్డగా ఆశీర్వదించి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలి.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంలపై ప్రతిసారీ అనుమానాలేనా



ఏ దైనా ఒక వ్యవస్థ స్థానే కొత్తదానిని ప్రవేశపెడితే దానిని గుడ్డిగా వ్యతిరేకించకూడదు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను (ఈవీఎం)లను ప్రవేశపెట్టి మూడు దశాబ్దాలు దాటింది. దానిపై ఇంకా అనుమానాలను వ్యక్తం చేయడంతగదు. ఈవీఎంలలో నమోదైన ఓట్లను సరిచూసుకోవడం (క్రాస్ చెక్) కోసం ప్రవేశపెట్టిన వీవీ ప్యాట్‌ల ద్వారా వచ్చిన స్లిప్‌లను వందశాతం లెక్కిం చాలన్న అభ్యర్థనలను సుప్రీంకోర్టు శుక్రవారం తోసి పుచ్చింది.

అనుమానాలతో వ్యవస్థనే కాలదన్నడం సరైనది కాదని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. కౌంటింగ్ సమయంలో స్లిప్‌లను లెక్కించేందుకు ఎలక్ట్రానిక్ యంత్రాలను వినియోగించాలన్న సూచ నను ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు చేసింది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ప్రవేశపెట్టిన కొత్తలో అను మానాలు వ్యక్తం అయిన మాట నిజమే కానీ, ఇప్పటికి నాలుగు, ఐదు సార్లు వీటినే వినియోగించడం జరుగుతున్నప్పుడు ఇంకా అనుమానాలను వ్యక్తం చేయడం భావ్యం కాదన్నది సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయం. ఓటింగ్ వివరాల కోసం ప్రవేశపెట్టిన వీవీ ప్యాట్ స్లిప్‌లను నూరు శాతం సరిచూడటం కుదరదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసే అవకాశాలు లేవని ఎన్నికల సంఘం మరోసారి స్పష్టం చేసింది. ఈవీఎంల పని తీరుపై సాంకేతిక నిపుణులచేత ఎన్నికల సంఘం గతంలో డిమాన్‌స్ట్రేషన్ చేయించింది. ఇప్పుడు మళ్ళీ చేయించింది. వారి అను మా నాలను నివృత్తి చేయడానికే వీవీ ప్యాట్ సిస్టమ్‌ని ప్రవేశపెట్టింది.

ఈవీఎంల స్థానే పాత బ్యాలెట్ పద్ధతిని ప్రవేశపెట్టాలని కోరుతూ ఆమధ్య దాఖలైన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. ఈవీఎంలను తొలిసారిగా 1998లో ప్రవేశపెట్టారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఈ యంత్రా లను చాలాకాలంగా ఉపయో గిస్తున్నారు. వీవీ ప్యాట్ లపై అరుణ్‌కుమార్ అగర్వాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను పురస్కరించుకుని వంద శాతం స్లిప్‌లను వంద శాతం సరిచూడటం కుదరదని కోర్టు స్పష్టం చేస్తూనే ఎన్నికల సంఘానికి కొన్ని సూచనలు చేసింది. ఈవీఎంలలో సింబల్ లోడింగ్ పూర్తి అయిన తర్వాత ఆ యూనిట్‌ని సీల్ చేసి 45 రోజుల పాటు భద్రపర్చాలని కోర్టు ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఫలితాలు వెల్లడైన తర్వాత ఏడు రోజుల లోపుగా అభ్యర్థు లు తమ అభ్యంతరా%అ%లను తెలపాలనీ, అప్పుడు ఇంజనీర్ల బృందం ఈవిఎంలలో రికార్డయిన మెమరీని తనిఖీ చేయాలని కోర్టు ఆదే శించింది. ఇందు కయ్యే ఖర్చంతా అభ్యర్థులు భరించా లని కూడా ఆదేశించింది. ట్యాంప రింగ్ జరిగితే ఆ ఖర్చులు తిరిగి ఇవ్వాలనికూడా ఆదేశించింది. ప్రస్తుతం ఓ అసెంబ్లి%స% నియోజకవర్గంలో ఐదు ఈవీఎం లలో ఓట్లను సరిచూస్తున్నారు. అలా కాకుండా మొత్తం ఈ వీఎంల లోని ఓట్లను సరిచూడాలని పిటిషనర్ కోరారు. అది సాధ్యం కాదని ఎన్నికల సంఘం స్పష్టం చేయడంతో పిటిషనర్ పిటిషన్‌ని కోర్టు తోసిపుచ్చింది.

అయితే, ప్రతి పార్టీ గుర్తుతో పాటు బార్ కోడ్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ఎన్నికల సంఘాన్ని కోర్టు ఆదేశించింది.

వివి ప్యాట్‌లపై సుప్రీంకోర్టు తీర్పు ప్రతిపక్షాలకు చెంప దెబ్బ అంటూ ప్రధాని నరేంద్ర మోడీ వ్యాఖ్యానిం చారు. అయితే, గతంలో బీజేపీ కూడా ఈవీఎంల పని తీరును వ్యతిరేకించింది. దీనిపై ఆ పార్టీ నాయకుడు ఒకరు పెద్ద పుస్తకమే రాశారు. ఈ విఎంలను ప్రాంతీయ పార్టీల కన్నా, కాంగ్రెస్,బీజేపీలే పదే పదే వ్యతి రేకిస్తున్నారు. ఈ రెండు పార్టీలు ప్రతిపక్షంలో ఉన్న ప్పుడు మాత్రమే వ్యతిరేకిస్తున్నాయి. రాజకీ యంగా తమకు లబ్ది కలిగితే ఆ వ్యవస్థను పొగడటం, వ్యతిరేక ఫలితాలు వస్తే విమర్శించడం ప్రధాన రాజకీయ పార్టీల తీరుగా కనిపిస్తున్నది. దీని వల్ల వాస్తవం ఏమిటో తెలియక ప్రజలు అనుమానాలకు గురి అవుతున్నారు. ప్రతిసారి ప్రతిపక్షంలో ఉన్న పార్టీ అనుమానాలను వ్యక్తం చేయడం ఎన్నికల సంఘం ఈ యంత్రాలను నిపుణుల చేత డిమాన్‌స్ట్రేట్ చూపించి అనుమానాలు తీర్చడం జరుగుతోంది. అయినా ఎన్నికల ముందు ఇలాంటి పిటిషన్లుదాఖలు అవుతూనే ఉన్నాయి.





# చామల కిరణ్ కుమార్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించండి...

## -జనసంద్రంగా మారిన బచ్చన్నపేట



ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

మునుగోడుఎమ్మెల్యే ,భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇంఛార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఆధ్వర్యంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి, చామల కిరణ్ కుమార్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలి అని, బచ్చన్నపేట మండలకేంద్రంలో

గోపాల్ నగర్ గ్రామము నుండి, కార్యకర్తలు నాయకులతో కలిసి భారీ ర్యాలీగా బచ్చన్నపేట చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.

కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్ధి చామల కిరణ్ కుమార్ రెడ్డి,

ఆలేరు ఎంఎల్ఏ , చీఫ్ విప్, బిర్లా ఐలయ్య, జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నగపురి రాజలింగం,జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమావేశం సందర్భంగా

**కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ**

10 సంల పాలనలో ఇచ్చిన హామీలను బిజెపి టిఆర్ఎస్ ప్రభుత్వాలునెరవేర్చలేకపోయాయి.

మనం సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలి అంటే చామల కిరణ్ కుమార్ రెడ్డి కి ఓట్లు వేసి, భారీ మెజారిటీతో గెలిపించాలి అని కోరారు. రాబోయే రోజులలో చేర్యాల నియోజకవర్గం కాబోతుంది . బచ్చన్నపేట ప్రాంతం కాంగ్రెస్ పాలనలో నే అభివృద్ధి జరుగుతుందని అన్నారు.

**ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ**

7 నియోజకవర్గ లలో జనగామ ఎక్కువ మెజారిటీ, ఇస్తుందని అనిపిస్తుందని అన్నారు. పళ్ల రాజేశ్వర్ రెడ్డి దొంగ ఓట్ల తో గెలిచిండు అన్నారు. సోనియాగాంధీ మిగులు బడ్జెట్ తో తెలంగాణ ఇస్తే, అప్పుల తెలంగాణ గా కెసిఆర్ చేసిండు. బీసీ ఎస్టీ, ఎస్సీ లకు పంగా నామాలు పెట్టడానికి మోడీ 400 సీట్లు అంటున్నడు. మన రాజ్యాంగం నుమార్చుడానికి ,ఆదాని అంబానీ కి పట్టం కట్టే మోడీ కి సమాధి కట్టాలి. జాతీయ ఉపాధి హామీ పథకం తీసివేయాలి అని చూస్తున్నాడు మోడీ. చామల కిరణ్ కుమార్ రెడ్డి కి ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి అని కోరారు.

**మాజీ ఎమ్మెల్యే నాగపూరి రాజలింగం మాట్లాడుతూ**

బచ్చన్నపేట లో 30 పడకల హాస్పిటల్, మోడల్ స్కూల్, గృహ నిర్మాణ కార్యక్రమం క్రింద 300 ఇళ్లు పేదలకు గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇవ్వడం జరిగింది. నియోజకవర్గంలో 2 వేల ఎకరాలు గృహ నిర్మాణం క్రింద ఇవ్వడం జరిగింది,10 వేల ఇల్లు నిర్మాణం చేయడం జరిగింది. నియోజకవర్గంలో దేవాదుల తీసుకుని రావడం జరిగింది. చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించాలి అని కోరారు.

**చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ**

మా అన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 2009 లో పార్లమెంట్ కు పోయి తెలంగాణ తీసుకుని వచ్చాడు. నేను ఒక మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చాను. ఒక కార్యకర్తకు 20 సంల తర్వాత నాకు సీటు ఇవ్వడం జరిగింది. ఫోన్, ట్యాపింగ్ తో గత బిఆర్ఎస్ ప్రభుత్వం కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ని మోసం చేశారు. మనం మోసం చేసిన వారిని దెబ్బకు దెబ్బ తీయాలి అంటే 40,50 వేల ఓట్ల మెజారిటీతో నన్ను గెలిపించాలి. గతంలో ఎమ్మెల్యేలకు కేసిఆర్ టైము ఇచ్చేవారు కాదు కానీ ఇప్పుడు 10 నిమిషాలలో ప్రతి ఎమ్మెల్యే లను రేవంత్ రెడ్డి కలుస్తున్నారు. మీ బిడ్డ, తమ్ముడు, అన్నగా నన్ను గెలిపిస్తే, రాజగోపాల్ రెడ్డి అడుగు జడల్లో నడూస్తూ మీ కష్ట నష్టాలలో పాల్గొంటాను అని, అన్నారు.

**-కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ**

2018 లో నేను ఒక్కడిని మైక్ లేకుండ మాట్లాడితే 100 మంది కౌరవులకు దద్దరిల్లేది. బిఆర్ఎస్ పార్టీ చచ్చిపోయింది. పళ్ల రాజేశ్వర్ రెడ్డి లీడర్ కాదు. గతంలో తెలంగాణ ఉద్యమంలో ఉన్నాడా. జనగామ నియోజకవర్గంలో ఉన్న ఉద్యమ కారులు ఆలోచించండి. ఫోన్ ట్యాపింగ్ హై కోర్టు లో రుజువు అయితే,30 మంది ఎమ్మెల్యే లు గద్దె దిగుతారు. కాళేశ్వరం రుజువు అయితే కెసిఆర్, కేటీఆర్ అండమాన్ నికోబర్ దీవులలో ఉన్న జైలుకు వెళ్తరు. కాంగ్రెస్ ప్రభుత్వం వలన తెలంగాణ వచ్చింది. కాంగ్రెస్ పార్టీ కుటుంబ పార్టీ కాదు,ఇది ప్రజల పార్టీ. బిడ్డ జైల్లో ఉంటే ఒక్కసారి చూడనోడు, సిగ్గులేక తెలంగాణ మళ్ళీ తిరుగుతూ ఉన్నాడు. టిఆర్ఎస్ పార్టీని తెలంగాణలో బొంద పెడతాం అని చెప్పుము,చేసాము. జనగామ నియోజకవర్గంలో 50 వేల మెజారిటీతో తమ్ముడిని గెలిపించాలి. జై కాంగ్రెస్ చేతి గుర్తుకు మన ఓటు అన్నారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, సీనియర్ నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్,జంగిటి విద్యనాథ్,ఎంపీటీసీలు పుష్ప బాలకిషన్, రాధ ఎల్లయ్య , ఎండి మసూద్, యువ నాయకులు ,ఎద్దు హరీష్, చెరుకూరి శ్రీనివాస్, వేముల వెంకట్ గౌడ్, మహాత్మ చారి పలు గ్రామా శాఖఅధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

